౯౦	ళ	౪౽ళ
౯౦౦	ళ	౪౨౽
౯౦౦౦	ళ	౪౪౨౧ళ౽
౧౦౦౦౦	ళ	౪౬౮ళ

అరవీసములు.

౧	౪వీ	౪
౧౦	౪	|-
౧౦౦	౪	౩౽
౧౦౦౦	౪	౩౧|
౨	౪	-
౨౦	౪	౪౽
౨౦౦	౪	౬|
౨౦౦౦	౪	౬౨౪
౩	౪	-౪
౩౦	౪	ళ౽
౩౦౦	౪	౯|౽
౩౦౦౦	౪	౯౩౪
౪	౪	౽

౪౦౦	౪	౧౨
౪౦౦౦	౪	౧౨౫
౫	౪	౽౪
౫౦	౪	౧౪-
౫౦౦	౪	౧౫౪౽
౫౦౦౦	౪	౧౫-|
౬	౪	౩
౬౦	౪	౧౪౽
౬౦౦	౪	౧౮౪
౬౦౦౦	౪	౧౮౭౪
౭	౪	౽౪
౭౦	౪	౨౽
౭౦౦	౪	౨౧౪౽
౭౦౦౦	౪	౨౧౮ళ
౮	౪	|
౮౦	౪	౨౪
౮౦౦	౪	౨౧
౮౦౦౦	౪	౨౫౦
౯	౪	|౧౪
౯౦	౪	౨౪-
౯౦౦	౪	౨౮౽
౯౦౦౦	౪	౨౮౧|
౧౦౦౦౦	౪	౩౧౨౪

కానలు.

౧	|క	|
౧౦	|	౽౪
౧౦౦	|	౧౪-
౧౦౦౦	|	౧౫౪౽
౨	|	౪
౨౦	|	|-
౨౦౦	|	౩౽
౨౦౦౦	|	౩౧|
౩	|	ళ
౩౦	|	|౽౪
౩౦౦	|	౪౪౽

౪	|	-
౪౦	|	౪౽
౪౦౦	|	౬|
౪౦౦౦	|	౬౨౪
౫	|	-|
౫౦	|	ళ౦౪
౫౦౦	|	౭ళ-
౫౦౦౦	|	౭౮౽
౬	|	-౪
౬౦	|	ళ
౬౦౦	|	౯|౽
౬౦౦౦	|	౯౩ళ
౭	|	-ళ
౭౦	|	౧-౪
౭౦౦	|	౧౦౪౽
౭౦౦౦	|	౧౦౯|౽
౮	|	౽
౮౦	|	౧|
౮౦౦	|	౧౨౪
౮౦౦౦	|	౧౨౫
౯	|	౽|
౯౦	|	౧|౽౪
౯౦౦	|	౧౪-
౯౦౦౦	|	౧౪౦౪౽
౧౦౦౦౦	|	౧౫౬|

ముప్పాతికలు.

౧౧	ళ	౮|
౧౨	ళ	౯
౧౩	ళ	౯ళ
౧౪	ళ	౧౦౪
౧౫	ళ	౧౧|
౧౬	ళ	౧౨
౧౭	ళ	౧౨ళ
౧౮	ళ	౧౩౪
౧౯	ళ	౧౪|

అరలు.

౧౧	౪	౫౪
౧౨	౪	౬
౧౩	౪	౬౪
౧౪	౪	౭
౧౫	౪	౭౪
౧౬	౪	౮
౧౭	౪	౮౪
౧౮	౪	౯
౧౯	౪	౯౪
౨౦	౪	౧౦

పాతికలు.

౧౧	|	౨౪
౧౨	|	౩
౧౩	|	౩|
౧౪	|	౩౪
౧౫	|	౩ళ
౧౬	|	౪
౧౭	|	౪|
౧౮	|	౪౪
౧౯	|	౪ళ
౨౦	|	౫

ముప్పీసములు.

౧౧	౽	౨-
౧౨	౽	౨|
౧౩	౽	౨|౽
౧౪	౽	౨౪౽
౧౫	౽	౨౪-
౧౬	౽	౩
౧౭	౽	౩౽
౧౮	౽	౩|౽
౧౯	౽	౩౪-
౨౦	౽	౩ళ

పరకలు.

౧౧	౽	౧|౽

౧౩	౽	౧౻౽	౧౫	—	౻౽	౧౭	౻	౻౦౻	౧౯	౻	౻—౻
౧౪	౽	౧౻	౧౬	—	౧	౧౮	౻	౻—౻	౨౦	౻	౻౽
౧౫	౽	౧౻౽	౧౭	—	౧—	౯	౻	౻౽			
౧౬	౽	౨	౧౮	—	౧౽	౨౦	౻	౻౾			
౧౭	౽	౨౽	౧౯	—	౧౾						
౧౮	౽	౨	౨౦	—	౧						
౧౯	౽	౨౽									
౨౦	౽	౨									

రాసులు.

౧	౹	౽౻
౨	౹	౾
౩	౹	౾౹
౧౪	౹	౾౻
౧౫	౹	౾౻
౧౬	౹	౹
౧౭	౹	౦౹
౧౮	౹	౦౻
౧౯	౹	౦౻
౨౦	౹	౹—

అరవీసములు.

౧౧	౻	౹—౻
౧౨	౻	౹౽
౧౩	౻	౽౻
౧౪	౻	౾
౧౫		౻
౧౬		౻
౧౭	౹	౻
౧౮	౻	౻—

ముక్కాలు.

౧౧	౻	౻౦
౧౨	౻	౻—
౧౩	౻	౻—౻
౧౪	౻	౻౽౻
౧౫	౻	౻౾
౧౬	౻	౻

వీసములు.

౧౧	—	౻౾
౧౨	—	౻
౧౩	—	౻—
౧౪	—	౻౾

ముప్పాతికలు.

౻	౻	౻—
౻	౻	౹౽
౻	౹	౧౾
౻	౾	౧౽౹
౻	౽	౧—౻
౻	—	౦౻
౻	[illegible]	[illegible]
౻	[illegible]	[illegible]
౻	౹	౦౦౩

అరలు.

౻	౻	౹
౻	౹	౧౽
౻	౾	౦—౻
౻	౽	౦—
౻	—	౦౻
౻	[illegible]	[illegible]
౻	[illegible]	౦౹
౻	౹	౦౦౨

పాతికలు.

౹	౹	—	—	—	[illegible]
౹	౽	౦౻	—	[illegible]	[illegible]

		౦౻
		౦౹
	[illegible]	౦౦౩
	[illegible]	౦౦౨
	౹	౦౦౧

ఒక్కసములు.

౾		[illegible]
౾		[illegible]
౾		౦౩
౾	[illegible]	౦౦౹
౾	[illegible]	౦౦౧౻
౾	౹	౦౦౻

పరకలు.

౾	౽	౹
౽	—	౦౦౮
౽	[illegible]	౦౦౧౻
౽	[illegible]	౦౦౧
౽	౹	౦౦౻

విసములు.

—	[illegible]
[illegible]	[illegible]

-	౪వీ	పెం౦౪
-	౹క	పెం౦౹
	ముక్కానులు.	
౻క	౻క	పెం౦౪-
౻	౪వీ	పెం౦౹౽
౻	౹క	పెం౦౦౽

అరవీసములు.

౪వీ	౪వీ	పెం౦౹
౪	౹క	పెం౦౦౽

కానులు.

౹క	౹క	పెం౦౦౹

సీ॥ ఖర్జూరఫలములు గణికుండొకండు దెచ్చి సగపాలు మోహంబుసతికి నిచ్చె। నందు నాలవపాలు నను గుతమ్మునికిచ్చె నష్టభాగంబిచ్చె నతనిసతికి। తగ తొమ్మిదోపాలు తనయునికిచ్చెను తన చేతవాల్గున్నదల్లికిచ్చె। మొదట తెచ్చిన వన్ని మోహంబుసతికెన్ని బొత్తకెన్ని వానిభార్యకెన్ని। తనయునికెన్ని యిచ్చె దడగాకతల్లికి। నాలుగెట్టులావెనయుముతోడ। గణితమెఱిగినట్టి గరణాల బిలిపించి। యడుగవలయు దేనియావస్వరమున॥ (పండ్లు- ౨౮౮.)

గణితపరికర్మంబులు.—గణితశాస్త్రమునందు జెప్పబడియున్నయష్ట పరికర్మంబులయందు నత్యంతోపయుక్తంబులైన - సంకలన - వ్యవకలన- గుణక- భాగహారములనెడి నాలుగుపరికర్మంబులను వానికినుదాహరణంబులను దెలియజేయబడుచున్నవి.

సంకలనము.— ఒకసంఖ్యక్రింద నొకసంఖ్యనుంచి పైసంఖ్యతో గూర్చుట సంకలనము. ఉదాహరణములు.

౧౨	[illegible]	[illegible]	[illegible]	౧౧౩౬	౧౬౦౭౭౫
౩౨	[illegible]	[illegible]		౩౦౯౫	౩౩౫౯౫౪
౪౪	[illegible]	[illegible]	[illegible]	౪౨౩౧	౪౯౬౭౨౯

వ్యవకలనము.— ఒకసంఖ్యక్రింద నొకసంఖ్యనుంచి పైసంఖ్యలో తీసివేయుట వ్యవకలనము. ఉదాహరణములు.

౨౪౫౭	౭౦౦౩౧౯	౫౧౨౨౨౨	౭౦౦౦౦౦౩౩
౧౪౩౨	౩౦౯౫౭౯	౧౯౬౭౯౯	౩౦౦౦౦౦౫౯
౧౦౨౫	౩౯౦౭౪౦	౩౧౫౪౨౩	౩౯౯౯౯౯౭౪

గుణకము.— ఒకసంఖ్యక్రింద నొకసంఖ్యనుంచి పైసంఖ్యను పెంచుట గుణకము, అదియు అనులోమగుణకము, విలోమగుణకము, అథ

ఖండగుణకము-హ్రస్వఖండగుణకము-త్రస్తగుణకము - అనియైదువిధంబులుగానున్నవి- అందులో మొదటినుండి కొనవరకు పెంచుట అనులోమ గుణము-కొననుండి పైవరకు పెంచుట విలోమగుణకము- పైలెక్కను రెట్టించి క్రిందిలెక్కను అర్ధించి పెంచుట అర్ధఖండగుణకము- క్రిందిలెక్కను రెట్టించి పైలెక్కను అర్ధించి పెంచుట హ్రస్వఖండగుణకము- చక్రము వేసి పెంచుట త్రస్త గుణకము.

ఉదాహరణములు.

అనులోమము.	విలోమము.	అర్ధఖండము.	హ్రస్వఖండము
౨౫౬	౨౫౬	౨౫౬	౨౫౬
౨౫౬	౨౫౬	౨౫౬	౨౫౬
౪	౩౬	౫౧౨	౧౨౮
౧౦	౩౦	౧౨౮	౫౧౨
౧౨	౧౨	౧౬	౧౬
౧౦	౩౦	౮	౦
౨౫	౨౫	౪౦	౨
౩౦	౧౦	౪	౮
౧౨	౧౨	౨	౨
౩౦	౧౦	౧౦	౧
౩౬	౪	౨	౪౦
		౧	౧౦
		౫	౫
౧	౧	౧	౧
౬౫౫౩౬	౬౫౫౩౬	౬౫౫౩౬	౬౫౫౩౬

త్రస్తగుణకము.

	౨	౫	౬
౨	౪	౧ / ౦	౧ / ౨
౫	౧ / ౦	౨ / ౫	౩ / ౦
౬	౧ / ౨	౩ / ౦	౩ / ౬

౬౫౫౩౬

భాగహారము, ఒకసంఖ్యకుపార్శ్వమునందొకసంఖ్యనుంచియాపార్శ్వ సంఖ్యచేతనాసంఖ్యలోపాలుగొనుటభాగహారము- ఉదాహరణములు-

౩

౩)౪౫౬(లబ్ధము ౧౫౨

౧౫
౧౫౬
౬
౬
౦

౪

౨౫౬)౬౫౫౩౬)లబ్ధము ౨౫౬

౧౦
౨౫౫౩౬
౧౨
౧౫౫౩౬
౧౦
౧౪౩౩౬
౨౫
౪౩౩౬
౩౦
౧౭౩౬
౧౨
౧౫౩౬
౩౦
౩౩౬
౩౬
౩౬
౦౦

౬

౩౨)౬౭౪(లబ్ధము ౨౧

౪
౭౪
౩
౫౪
౨
౨౪
౨౨ శేషము

ఈలాగున సంకలితాది గణితపరికర్మంబులన్నియెడ నూహింపవలయును.

గగ ౧కి- మాపులాలు ౧౦			|౬కి	...	౮౫	పా|కి	...	|—
౫౬కి	...	౧౮౫	|౬కి	...	౭౪	గగ ౧కి- యాకలు		|౪౫
౫౬కి	...	౧౭౪	|—కి	...	౬|	౫కి	...	౩౩౫
౫—కి	...	౧౬|	|కి	...	౫	౪కి	...	౨౭౪
౫కి	...	౧౫	౬కి	...	౩౫	|కి	...	౧౧|
౪౬	...	౧౩౫	౬కి	...	౨౪	౬కి	...	౮|౬
౪౬కి	...	౧౨౪	—కి	...	౧|	౬కి	...	౫౪౬
౪—	...	౧౧|	పా౫కి	...	౫౩	—కి	...	౨౫—
౪కి	...	౧౦	పా౪కి	...	౪౬	౫౦ ౪కి	...	౧|౬౪

కాసు ౧కి ... ౨||

రూపాయ ౧కి- అరర్పూ ౨
పావులాలు ౪
పరకరూపాయలు ౮
అణాలు ౧౬
పైసాలు ౧౯౨
అణా ౧కి- పైసాలు ౧౨
పైసా ౧కి- సెంట్లు ౧౦౦
రూపా ౧కి- మాత్రలు ౨౦
౻కి .. ౧౫
౺కి .. ౧౦
|కి ... ౫
౽కి ... ౩౻
౼కి ... ౨||
—కి ... ౧|
గరిసె౧కితూములు ౪౦౦
కుంచము౧కి ... ౧౨
నాగములు౧కి పళ్ళు ౮
పడి ౧కి ఆళ్వాకులు ౮|

క్షేత్రాదికొలత లెక్కలు
కలము౧కిపందుములు ౨
ఏదుములు ౪
ఇద్దుమ్మిగసలు ౮
తూ-కుం ౧౬
తూములు ౨౦
ఇరసలు ౪౦
కుంచాలు ౮౦
౨-ముంత ౧౬౦

ముంతలు ౩౨౦
మానికె ౬౪౦
తవ్వలు ౧౨౮౦
సోలలు ౨౫౬౦
అర్ధలు ౫౧౨౦
చిట్లు ౧౦౨౪౦
తూము౧కి గరసలు ౨
కుంచాలు ౪
౨-మంతలు ౮
ముంతలు ౧౬
మానికెలు ౩౨
తవ్వలు ౬౪
సోలలు ౧౨౮
అర్ధలు ౨౫౬
చిట్లు ౫౧౨
బారువ ౧కి మణుగు ౨౦
వీసెలు ౧౬౦
సేరులు ౮౦౦
పలములు ౬౪౦౦
తులములు ౧౯౨౦౦
మణుగు౧కి- వీసెలు ౮
సేరులు ౪౦
పలములు ౩౨౦
తులములు ౯౬౦
వీసె ౧కి- సేరులు ౫
పలములు ౪౦

తులములు ౧౨౦
సేరు ౧కి- పలములు ౮
తులములు ౨౪
పలము ౧కితులములు ౩
బారువ౧కిరతులు ౫౦౦
మణుగు౧కిరతులు ౨౫
వీసె ౧కిరతులు ౩౭
సేరు ౫కిరతి ౧౦౪౭
పలము ౧కిరతి ౦౦—|
సేరు ౧కి- ఉండడబ్బుల [మెత్తు ౧౮
డా-డబ్బులమె ౨౬
మె-రూపాయ ౨౪
మె-వరహాలు ౮౦
పలము౧కి మె-ర్పూ ౩
మె-వరహా ౧౦
మణుగు ౧కి- దడియము (లు ౪
దడియము౧కిపంచా సేర్లు ౨
పం- సే౧కికచ్చా సేర్లు ౬
క-సే ౧కి- తులములు ౧౨

కాని౧కి. కుంటలు ౧౦౦
కుంట౧కి-చ-గజము ౬౪
చ-గజ౧కి-చ-అడుగు ౯
చ- అడుగు౧కి-చ- అం
గుళములు ౧౪౪

నిత్యనక్షత్రములు చెప్పేటందుకు సూత్రము.

ఆ. చనిన మాసములను చయ్యాన రెట్టించి । గతదినంబులందు గలయ గూడి
[illegible] వనిలెక్క చెప్పవ । శతతారవవ్యునిశ్చయముగాను.

ఉత్తములు వ్రాయుటకు సూత్రము.

చ. అధిపతి సంధి విగ్రహ రహస్యకు రేఖలు వ్రాయు మన్నచో
నిధి సపావక అష్టశర నేత్ర నగాంబుధి చంద్ర సంఖ్యల
బుధ నుత శ్రీ యంకులకు పూర్వము తో మ్మిది నెత్తి వ్రాయుడీ
బధిరులు మూక లంధులును బాలురు వృద్ధులు మెచ్చునట్లుగా.

సీ. అచ్చుకుండొకడు దివ్యాబ్జముల్ గొనివచ్చి మూడు చ్యుత స్థానములకు జేర్చి
తొలి దేవళంబు మూంగలి కొలంకునదొక జే. పువ్వులు యథా స్థితి దలిర్చి
నందు గొన్ని టిని దైత్యారి కర్పించి శేషము వలిగుడి తటాకము నమంప
ఉత్పూనముల రెట్టి దనదు బూర్వపురీతి నర్పించి యవలి కోశంబువలన
ద్రిగుణమైన మొదలి దీనినట రమేశు పూజ సేసి మిగులు పూలు గుళ్ల మూట
వెంట నొక్కటనొగి వృద్ధి గానుంచె తొలుత నెన్ని దెచ్చె తోయజములు.

ఇందుకు సూత్రము.

క. తిరమగు ప్రసూన వృద్ధులు వరుస నులిఖయించి యంశవర్గంబు బెస్స
రగుణితంబై నను గను బరగంబూజా ప్రసూన పటలంబనఘా.

౪. మున్నూట రువదిమాడలు యెన్నగ బదియుంగరంబు లెంతెంతో భటుం
డెన్నాళ్ళ జీతమిది యన్నాళ్ళకు నుంగరంబులారా జిచ్చున్॥

ఇందుకు సూత్రము.

ఆ॥ ఒకటి రెండు మూడు నొనరంగ నాల్గిడి యవియు బెట్టి నన్నలమర బెట్టి
నూఱు బెట్టి పిదప నూట యేబది బెట్టి ఉంగరముల యెత్తెరుగవచ్చు॥
ఉంగరముల యెత్తు,—౧ ౨ ౩ ౪- ౧౦ ౨౦ ౩౦ ౪౦- ౧౦౦ ౧౫౦.

క॥ ఇను రాశి మూటిలోపల గడవదు మనుగుణించి రాశి గైకొని మొదలన్
వడిబాలు గొన్న లబ్ధము బడమిం దై రాశి ఫలము బుధ జన వినుతా॥
పుట్టి ౧కి- వరహాలు ౪ చొప్పున-౨౫ వరహాలకు యెన్ని పుట్లు కొనవచ్చును?

ఇకను కాల దేశ వ్యవహారంబులు ఇవే ప్రభవలు దురు

కాల వ్యవహారంబులు.

కాలంబన గా పోయెడు వచ్చెడు ఇవి మొదలయిన వ్యవహారంబులకు కారణంబైన భగవత్స్వరూపంబే కాలంబు- అట్టి కాలం బఖండంబైనను గ్రహ రాశి నక్షత్రాద్యాత్మకంబై జ్యోతిశ్చక్రంబునందు తిరుగుచున్న చంద్ర

సూర్యగతులంబట్టి యఖండకాలమునందు ఖండకల్పనంబు జేసి జనులు వ్యవహారంబు జరిగించుటవలన నావ్యవహారంబుల దెలియజేయ బడుచున్నవి. అదెట్లనిన, మనుష్యుని ౬ రెప్పపాట్లకాలము ౧ విగడియ, ౬౦ విగడియలు ౧ గడియ, ౭½ గడియలు ౧ ఝాము, ౮ ఝాములు ౧ రాత్రి పగలు, ఇదే తిథి యంద్రు, ఇటువంటి తిథులు ౧౫ ఐతే ౧ పక్షము, ౨ పక్షములు ౧ నెల, ఇదే పితృదేవతలకు నొక యహోరాత్రము, ౨ నెలలు ఋతువు, ౩ ఋతువులు ౧ అయనము, ౨ అయనములు, ౧ ఏడాది, ఇదే దేవతలకు నొక యహోరాత్రము, ఇట్టి సంవత్సరములు ౧౦౦ ఐతే నొక మనుష్యమానము, ఈలాగే పితృదేవతలకును దేవతలకును వారివారి యహోరాత్రముచేత వారివారికి పక్షములు, మాసములు, ఋతువులు, అయనములు, సంవత్సరములును దెలియదగిన. దిఙ్మాత్ర వీనికి విశేషంబులం దెలియజేయబడుచున్నవి.

సంవత్సరములు ౬౦.—ప్రభవ- విభవ- శుక్ల- ప్రమోదూత- ప్రజోత్పత్తి- ఆంగీరస- శ్రీముఖ- భవ- యువ- ధాతు- ఈశ్వర- బహుధాన్య- ప్రమాది- విక్రమ- విషు- చిత్రభాను- స్వభాను- తారణ- పార్థివ- వ్యయ- సర్వజిత్తు సర్వధారి- విరోధి- వికృతి- ఖర- నందన- విజయ- జయ- మన్మథ- దుర్ముఖి- హేవళంబి- విళంబి- వికారి- శార్వరి- ప్లవ- శుభకృతు- శోభకృతు- క్రోధి- విశ్వావసు- పరాభవ- ప్లవంగ- కీలక- సౌమ్య- సాధారణ- విరోధికృతు- పరీధావి- ప్రమాదీచ- ఆనంద- రాక్షస- నళ- పింగళ- కాళయుక్తి- సిద్ధార్థి- రౌద్రి- దుర్మతి- దుందుభి- రుధిరోద్గారి- రక్తాక్షి- క్రోధన- అక్షయ-

అయనములు ౨—ఉత్తరాయనము దక్షిణాయనము.

ఋతువులు ౬.—వసంతఋతువు, గ్రీష్మఋతువు, వర్షఋతువు, శరదృతువు, హేమంతఋతువు, శిశిరఋతువు.

తెనుగు నెలలు ౧౨—చైత్రము- వైశాఖము-, జ్యేష్ఠము- ఆషాఢము- శ్రావణము- భాద్రపదము - ఆశ్వయుజము- కార్తికము- మార్గశిరము- పుష్యము- మాఘము- ఫాల్గుణము.

అరవ నెలలు ౧౨.—చిత్రి- వైయాశి- ఆని- ఆడి- ఆవణి- పెరటాశి- అర్పిశి- కార్తికి- మార్గళి- తయి- మాశి- పంగని.

ఇంగ్లీషు నెలలు ౧౨— జనవరి- ఫిబ్రవరి- మార్చి- ఏప్రల్- మే- జూన్- జూలై- ఆగష్టు- సెప్టంబర్- అక్టోబర్- నవంబర్- డిసంబర్

తురకనెలలు ౧౨ — మొహరం- సఫర్- రబ్బిలవల్- రబ్బిసాని- జమాదిలవల్- జమాదిసాని- రజబు- షాబాన్. రంజాన్- షవ్వాల్- జిలకాత్ జిలహేజ్.

శుక్లపక్షతిథులు ౧౫.—

శుద్ధపాడ్యమి	౧	శుద్ధషష్ఠి	౬	శుద్ధయేకాదశి	౧౧
శుద్ధవిదియ	౨	శుద్ధసప్తమి	౭	శుద్ధద్వాదశి	౧౨
శుద్ధతదియ	౩	శుద్ధాష్టమి	౮	శుద్ధత్రయోదశి	౧౩
శుద్ధచవితి	౪	శుద్ధనవమి	౯	శుద్ధచతుర్దశి	౧౪
శుద్ధపంచమి	౫	శుద్ధదశమి	౧౦	పున్నమ	౧౫

కృష్ణపక్షతిథులు ౧౫.

బహుళపాడ్యమి	౧	బహుళషష్ఠి	౬	బహుళయేకాదశి	౧౧
బహుళవిదియ	౨	బహుళసప్తమి	౭	బహుళద్వాదశి	౧౨
బహుళతదియ	౩	బహుళాష్టమి	౮	బహుళత్రయోదశి	౧౩
బహుళచవితి	౪	బహుళనవమి	౯	బహుళచతుర్దశి	౧౪
బహుళపంచమి	౫	బహుళదశమి	౧౦	బహుళమావాస్య	౧౫

వారములు ౭		వారములకుప్రతినామములు ౭.	
ఆదివారము	౧	భానువారము	౧
సోమవారము	౨	ఇందువారము	౨
మంగళవారము	౩	భౌమవారము	౩
బుధవారము	౪	సౌమ్యవారము	౪
బృహస్పతివారము	౫	గురువారము	౫
శుక్రవారము	౬	భార్గవవారము	౬
శనివారము	౭	మందవారము	౭

యుగములు ౪.— కృతయుగము- త్రేతాయుగము-ద్వాపరయుగము-కలియుగము.

జ్యోతిశ్చక్రంబునందు నక్షత్రములు ౨౭.— అశ్విని- భరణి- కృత్తిక- రోహిణి- మృగశిర- ఆర్ద్ర- పునర్వసు- పుష్యమి- ఆశ్లేష- మఖ- పుబ్బ- ఉత్తర- హస్త- చిత్త- స్వాతి- విశాఖ- అనూరాధ- జ్యేష్ఠ- మూల- పూర్వాషాఢ- ఉత్తరాషాఢ- శ్రవణము-ధనిష్ఠ-శతభిషము- పూర్వాభాద్ర- ఉత్తరాభాద్ర- రేవతి.

యోగములు ౨౭—విష్కంభం- ప్రీతి- ఆయుష్మాన్-సౌభాగ్యము శోభనము- అతిగండము- సుకర్మము- ధృతి- శూలము- గండము- వృద్ధి- ధ్రువము-వ్యాఘాతము-హర్షణము వజ్రము- సిద్ధి- వ్యతీపాత్- వరీయాన్- పరిఘము- శివము- సిద్ధము- సాధ్యము- శుభము- శుక్లము- బ్రాహ్మము- ఐంద్రము వైధృతి.

కరణములు ౧౧—బవ-బాలవ- కౌలవ-తైతుల-గరజి-వణిజి- భద్ర శకుని- చతుష్పాత్-నాగవము-కింస్తుఘ్నము.

రాసులగడియలు.— మేషము ౪౹ వృషభము ౪౺ మిధునము ౫౹ కర్కటకము ౫౺ సింహము ౫౹ తుల ౫ కన్య ౫౹ వృశ్చికము ౫ ధనస్సు ౫౺ మకరము ౫౹ కుంభము ౪౺ మీనము ౪౹ ఈ ౧౨ రాసుల కున్ను అంతుగడియలు ౬౦.

రాసులకు ప్రతినామములు.

మేషము	మేక	సింహము	సింగము	ధనస్సు	విల్లు
వృషభము	ఎద్దు	కన్య	పడుచు	మకరము	మొసలి
మిధునము	దంపతులు	తుల	త్రాసు	కుంభము	కడవ
కర్కాటకము	ఎండ్రకాయ	వృశ్చికము	తేలు	మీనము	చేప

నవగ్రహములు ౯.—సూర్యుడు- చంద్రుడు- అంగారకుడు- బుధుడు- బృహస్పతి- శుక్రుడు- శనైశ్చరుడు- రాహువు- కేతువు-.

సప్తఋషులు ౭. —కశ్యపుడు- అత్రి- భరద్వాజుడు- విశ్వామిత్రుడు- గౌతముడు- జమదగ్ని- వశిష్ఠుడు.

ఇకను దేశవ్యవహారములు.

దేశంబనగా తూర్పు- పడమర- అనునివిమొదలైనవ్యవహారంబులకు హేతువైన భగవత్స్వరూపమే దేశంబు అనేకక్క- అట్టిదిక్కు- అఖండం బైనను సూర్యోదయ సూర్యాస్తమయంబులంబట్టి జనులు మనకు సూర్యుండు ఉదయకాలమందరాగానే ముందుగా నెక్కడ కానబడుచున్నాడో అది తూర్పు అనియు దానిమెడమప్రక్క- దక్షిణమనియు కుడిప్రక్క నుత్తరమనియు వీపుప్రక్క- పడమరయనియు ఖండంబులం గల్పించుకొని యనేకవ్యవహారంబులం జేయుచున్నారిట్లనిన.

అష్టదిక్కులు ౮ —తూర్పు- అగ్నిమూల- దక్షిణము-నైరుతిమూల- పడమర- వాయుమూల. ఉత్తరము- ఈశాన్యమూల.

దిక్పాలకులు ౮ — ఇంద్రుడు। అగ్ని- యముడు- నైరుతి- వరుణుడు- వాయువు- కుబేరుడు- ఈశాన్యుడు- వీరు-అష్టదిక్కులనేలే దేవతలు.

అష్టదిక్పాలకుల పట్టణములు ౮ — అమరావతి-తేజోవతి-సంయమిని కృష్ణాంగ-శ్రద్ధావతి-గంధవతి-అలక-యశోవతి.

అష్టదిక్పాలకులభార్యలు ౮ — శచీదేవి- స్వాహాదేవి- శ్యామలాదేవి- దీర్ఘాదేవి-కాళికాదేవి-అంజనాదేవి-చిత్రరేఖ-పార్వతీదేవి.

అష్టదిక్పాలకులవాహనములు ౮ — ఐరావతము- తగరు- మహిషము- నరుడు-మొసలి-లేడి-గుఱ్ఱము-వృషభము.

అష్టదిక్పాలకాయుధములు ౮ — వజ్రము- శక్తి- దండము- కుంతము- పాశము- ధ్వజము- ఖడ్గము- త్రిశూలము.

అష్టదిగ్గజములు ౮ — ఐరావతము- పుండరీకము- వామనము- కుముదము- అంజనము- పుష్పదంతము- సార్వభౌమము-సుప్రతీకము.

అష్టదిగ్గజముల భార్యలు ౮ — అభ్రిము- కపిల- పింగల- అనుపమ- తామ్రపర్ణి- శుభ్రదంతి- అంగన- అంజనావతి.

సప్తసముద్రములు ౭ — లవణసముద్రము-ఇక్షుసముద్రము-సురాసముద్రము-సర్పిసముద్రము- దధిసముద్రము- క్షీరసముద్రము. శుద్ధోదకసముద్రము.

సప్తద్వీపములు ౭ — జంబుద్వీపము- ప్లక్షద్వీపము- కుశద్వీపము- క్రౌంచద్వీపము- శాకద్వీపము శాల్మలద్వీపము- పుష్కరద్వీపము.

నవవర్షములు ౯ — భారతవర్షము- కింపురుషవర్షము-హరివర్షము- ఇలావృతవర్షము-రమ్యకవర్షము-హైరణ్యతవర్షము-కురువర్షము- భద్రాశ్వవర్షము- కేతుమాలవర్షము,

వర్షపర్వతములు ౮ — హిమాచలము-హేమకూటము-నిషధము-నీలము- శ్వేత- శృంగి- మాల్యవంతము- గంధమాధనము-

నవఖండములు ౯ — భరతఖండము- ఇంద్రఖండము- చరుఖండము-గభస్తిఖండము- నాగఖండము- తామ్రఖండము- వారుణిఖండము- సౌమ్యఖండము-గంధర్వఖండము-

ఊర్ధ్వలోకములు ౭ — భూలోకము-భువర్లోకము-స్వర్లోకము- మహాలోకము-జనలోకము-తపోలోకము-సత్యలోకము-

అధోలోకములు ౭... అతలము- వితలము- సుతలము- తలాతలము- రసాతలము- మహాతలము-పాతాళము.

ఏటావచ్చే పెద్దపండుగ పర్వతిథులు ౧౬,

పాడ్యమి	సంవత్సరాదిపాడ్యమి	నవమి	శ్రీరాములనవమి
విదియ	భానువిదియ	దశమి	విజయదశమి
తదియ	అక్షయతదియ	ఏకాదశి	భీష్మైకాదశి
చవితి	వినాయకచవితి	ద్వాదశి	చిలుకుద్వాదశి
పంచమి	గరుడపంచమి	త్రయోదశి	శనిత్రయోదశి
షష్ఠి	సుబ్బరాయషష్ఠి	చతుర్దశి	అనంతపద్మనాభచతుర్దశి
సప్తమి	రథసప్తమి	పూర్ణిమ	వ్యాసపూర్ణిమ
అష్టమి	గోకులాష్టమి	అమావాస్య	దీపావళ్యమావాస్య

ఏటావచ్చేటి పండుగపర్వతిథుల నెలలు.

చైత్రశుద్ధమందు. సంవత్సరాది పాడ్యమి	చైత్రశుద్ధమందు శ్రీరాములనవమి
భానువారముతో గూడినది. భానువిదియ	ఆశ్వయుజశుద్ధమందు విజయదశమి
వైశాఖశుద్ధమందు. అక్షయతదియ	ఆషాఢశుద్ధమందు భీష్మైకాదశి
భాద్రపదశుద్ధమందు. వినాయకచవితి	కార్తీకశుద్ధమందు. చిలుకుద్వాదశి
శ్రావణశుద్ధమందు. గరుడపంచమి	శనివారముతో గూడిన శనిత్రయోదశి
మార్గశిరశుద్ధమందు. సుబ్బరాయషష్ఠి	భాద్రపదశుద్ధమందు అనంతపద్మనాభచతుర్దశి
మాఘశుద్ధమందు. రథసప్తమి	వైశాఖశుద్ధమందు. వ్యాసపూర్ణిమ
శ్రావణబహుళమందు. గోకులాష్టమి	ఆశ్వయుజబహుళమందు. దీపావళ్యమావాస్య

నామనక్షత్రములు ౨౭,

చూ చే చో లా	అశ్వని	౫౦	మా మీ మూ మే	మఖ	౩౦
లీ లూ లే లో	భరణి	౨౪	మో టా టీ టూ	పుబ్బ	౨౦
అ ఈ ఊ ఏ	కృత్తిక	౩౦	టే టో పా పీ	ఉత్తర	౧౦
ఓ వా వీ వూ	రోహిణి	౪౦	పూ ష ణా ఢా	హస్త	౨౧
వే వో కా కీ	మృగశిర	౧౪	పే పో రా రీ	చిత్త	౨౨
కూ ఖం ఙ ఛా	ఆర్ద్ర	౨౧	రూ రే రో తా	స్వాతి	౧౦
కే కో హా హీ	పునర్వసు	౩౦	తీ తూ తే తో	విశాఖ	౧౪
హూ హే హో డా	పుష్యమి	౨౪	నా నీ నూ నే	అనూరాధ	౧౪
డీ డూ డే డో	ఆశ్లేష	౩౧	నో యా యీ యూ	జ్యేష్ఠ	౧[illegible]

యే యో బా బి	మూల	౨౦-౫౬	గా గీ గూ గే	ధనిష్ఠ		౧౦
బూ ధా భా ఢా	పూర్వాషాఢా	౨౦	గో సా సీ సూ	శతభిషం		౧౮
బే బో జా జీ	ఉత్తరాషాఢ	౧౦	సే సో దా దీ	పూర్వాభాద్ర		౧౬
జూ జే జో ఘా	అభిజిత్తు	౧౦	దు శ్యం ఝా థా	ఉత్తరాభాద్ర		౨౦
ఖీ ఖూ ఖే ఖో	శ్రవణము	౧౦	దే దో చా చీ	రేవతి		౩౦

ఈ నక్షత్రములకు చేర్చగా వేసినయెడల గడియలకు పైన

౪ గడియలు త్యాజ్యకాలము.

నక్షత్రములను గురుతుపట్టవలసినపద్ధతి.

తురగముఖాశ్వనీగుణాః — స్వాతిమాణిక్యమేకం
యోనిభరణీత్రిణీ — విశాఖాకులాలచక్రంపంచ
క్షురపత్ర్యాకృత్తికాషట్కం — అనూరాధా జ్యేష్ఠాంగుళి భ తారకా
శకటవత్రోహిణీపంచ — మూలాకుష్యత్కేసరీపంచ (౮౦
శిరవత్మృగశిరాత్రయం — పూర్వాషాఢ ఉత్తరాషాఢా ద్వాద్వౌచాకం
ఆర్ద్రామణివారేమేకం
పునర్వసుధనురాకారంషట్ — శ్రవణమూలత్రయం
పుష్యమీపరళీత్రిణీ — ధనిష్ఠామృదంగాకారంపంచ
ఆశ్లేషాసర్పాబుతు — శతభిషాశతతారకా
మఖాందోళికాపంచ — పూర్వాభాద్రా ఉత్తరాభాద్రా ద్వాద్వౌచాకం
పుబ్బా ఉత్తరా ద్వాద్వౌమంచాకం
హస్తాపాణివత్పంచ — రేవతీమత్స్యాకారం
చిత్తామౌక్తికమేకం — యిరువదియేడు నక్షత్రములకు పేర్లు

ప్రయాణమునకు మేఘవారము లు.

శ్లో॥ నపూర్వేశనిసోమేచ నగురుర్దక్షిణేతథా।
నపశ్చాద్భానుశుక్రేచనోత్తరేబుధసుంభ్లే॥

ప్రయాణ విహితవారములు,

శ్లో॥ అంగారపూర్వగమనేచలాభః। సోమేశనిర్దక్షిణవర్థలాభం।
బుధేగురుః పశ్చిమకార్యసిద్ధిః। రవౌభృగౌచోత్తరధాన్యలాభం॥

మరుగుగామాట్లాడవలసినవిధము-మూలభద్రికానకుశ్లోకము,

అకౌఖగౌజఘశ్చైవచటౌతపనమౌజడా

యశౌరస లషశ్చైవ వహౌక్షళ అణౌ దథా

అక్షరాలనుప్రత్యక్షరముపలికేది-

లౌకికవైదికగ్రంధప్రసిద్ధంబులుగానుండే

సంకేతితసంఖ్యానినిబంధితశబ్దంబులఅనుక్రమణిక

మూడు సంఖ్యలు గలవి.

త్రిమూర్తులు-బ్రహ్మ-విష్ణువు-రుద్రుడు

త్రిలోకములు స్వర్గలోకము-మర్త్యలోకము-పాతాళలోకము

త్రిగుణములు-సత్వగుణము-రజోగుణము తమోగుణము

త్రికరణములు-మనస్సు-వాక్కు-కాయము-

అవస్థాత్రయము జాగ్రదవస్థ స్వప్నావస్థ-సుషుప్త్యవస్థ

త్రికములు-మణి మంత్రౌ-షధము

నాయికలు స్వీయ పరకీయ-సామాన్య

రీతులు-వైదర్భి-గౌడి పాంచాలి

పాకములు ద్రాక్షాపాకము-నారికేళపాకము కదళీపాకము

అక్షిత్రితయము-కంచికామాక్షి-మధురమీనాక్షి-కాశీవిశాలాక్షి

అంబాత్రయము మూకాంబ-జ్ఞానాంబ-భ్రమరాంబ

కాలములు-భూతము-భవిష్యత్తు-వర్తమానము

శక్తిత్రయము-ప్రభుశక్తి ఉత్సాహశక్తి-మంత్రశక్తి

ధనగతులు-దానము-భోగము-నాశము

నాలుగుసంఖ్యలుగలవి.

చతుర్వేదములు-ఋగ్వేదము-యజుర్వేదము-సామవేదము అథర్వణవేదము

పురుషార్థములు ధర్మము అర్థము-కామము-మోక్షము

సేనాంగములు-రథములు గజములు-తురగములు-పదాతులు

చతుర్విధోపాయములు సామము-దానము-భేదము దండము-

పురుషజాతులు-భద్రుడు-దత్తుడు కూచిమారుడు పాంచాలుడు

స్త్రీజాతులు-పద్మిని హస్తిని-చిత్తిని శంఖిని

వయోవస్థలు-బాల్యము-యౌవనము-కౌమారము-వృద్ధత్వము

చతుర్థాశ్రమములు-బ్రహ్మచర్యము-గార్హస్థ్యము-వానప్రస్థము-సన్యాసము

కావ్యవృత్తులు-కైశికి-ఆరభటి సాత్వతి - భారతి

అంతఃకరణచతుష్టయములు-మనస్సు-బుద్ధి-చిత్తము అహంకారము

అయిదుసంఖ్యలుగలవి.

పంచభూతములు-పృథివి అప్పు తేజస్సు వాయువు ఆకాశము

జ్ఞానేంద్రియములు ఘ్రాణేంద్రియము- రసేంద్రియము- చక్షురింద్రియము-
త్వగింద్రియము శ్రోత్రేంద్రియము

కర్మేంద్రియములు-వాక్కు-పాణి-పాదము వాయువు-ఉపస్థ

పంచపర్వములు-కృష్ణపక్షాష్టమి- కృష్ణపక్షచతుర్దశి- అమావాస్య- పున్నమి
సంక్రాంతి

పంచమహాపాతకములు స్వర్ణస్తేయము-సురాపానము-బ్రహ్మహత్య-గురుప
త్నిగమనము-మహాపాతకిసహవాసము

పంచప్రాణములు-ప్రాణము- అపానము- వ్యానము- ఉదానము-సమానము-

ఉపవాయువులు-నాగము కూర్మము-కృకరము-దేవదత్తము- ధనంజయము.

పంచభక్ష్యములు భక్ష్యము-భోజ్యము- లేహ్యము-చోష్యము- పానీయము

పంచగంగలు-కావేరి-తుంగభద్ర-కృష్ణవేణి-గౌతమి భాగీరథి

తల్లులు-రాజుభార్య అన్నభార్య గురుభార్య-భార్యనుగన్నతల్లి-తన్నుగన్నతల్లి

తండ్రులు తన్నుగన్నవాడు-తనకువడుగుచేసినవాడు- చదువుజెప్పినవాడు వి
పత్తున అన్నముబెట్టికాపాడినవాడు- ఆపదయందు భయముదీర్చిర
క్షించినవాడు

పంచాంగములు తిథి వారము-నక్షత్రము-యోగము కరణము

పంచకావ్యములు రఘువంశము- కుమారసంభవము-మేఘసందేశము- మా
ఘము-భారవి

విష్ణుదేవునిపంచాయుధములు-చక్రము-శంఖము-గద ఖడ్గము-శార్ఙ్గము

పంచవన్నెలు- తెలుపువన్నె-ఎఱుపువన్నె-నలుపువన్నె- ఆకుపసురువన్నెపసి
మివన్నె

పంచగవ్యములు - గోమూత్రము - గోమయము - గోఘృతము - గోదధి - గోక్షీరము

పంచామృతములు - ఉదకము - పాలు - పెరుగు నెయ్యి తేనె.

ఆరు సంఖ్యలు గలవి,

షణ్మతములు - శైవము - వైష్ణవము - శాక్తము గాణాపత్యము సౌరము - కాపాలము

షడ్రసములు - ఉప్పు - పులుసు - కారము - తీపు - చేదు - వగరు

అరిషడ్వర్గములు - కామము క్రోధము - లోభము - మోహము - మదము - మాత్సర్యము -

షట్కర్మములు - యజనము - యాజనము - అధ్యయనము అధ్యాపనము - దానము ప్రతిగ్రహము,

ఈతిబాధలు అతివృష్టి - అనావృష్టి - మిడుతలు - పందికొక్కులు - చిలుకలు సన్నిహితరాజులు

షట్శాస్త్రములు - తర్కశాస్త్రము - వ్యాకరణశాస్త్రము - ధర్మశాస్త్రము - మీమాంసాశాస్త్రము। వైద్యశాస్త్రము। జ్యోతిశ్శాస్త్రము,

షడ్గుణములు - సంధిచేసుట। కలహించుట। యుద్ధమునకుబోవుట। యోద్ధగాల మెదురుచూచుట। భేదపరచుట। బలవంతులనాశ్రయించుట।

చక్రవర్తులు శ్లో॥ హరిశ్చంద్రో నలోరాజా పురుకుత్సః పురూరవః।
సగరః కార్తవీర్యశ్చ షడేతే చక్రవర్తినః।

షట్చక్రవర్తులు। హరిశ్చంద్రుడు। నలుడు। పురుకుత్సుడు। పురూరవుడు। సగరుడు। కార్తవీర్యార్జునుడు॥

ఏడు సంఖ్యలు గలవి.

సప్తవ్యసనములు - జూదమాడుట స్త్రీలం గోరుట। కల్లుద్రాగుట। వేటాడుట। కఠినపుమాటలాడుట। ఒరుల సొమ్మునపహరించుట। ఒరులనిందించుట॥

సప్తసంతానము - తటాకప్రతిష్ఠ। ధననిక్షేపము। అగ్రహారప్రతిష్ఠ। దేవాలయప్రతిష్ఠ। వనప్రతిష్ఠ। ప్రబంధనిర్మాణము। సత్రప్రతిష్ఠ॥

సప్తకులపర్వతములు - హిమవంతము। నిషధము। వింధ్యము। మాల్యవంతము। పారియాత్రము। గంధమాదనము। హేమకూటము॥

సభాసప్తాంగములు - కవీశ్వరులు। విద్వాంసులు। పౌరాణికులు। పూర్వకథలు చెప్పెడివారు। స్తుతిపాఠకులు హాస్యకరులు। గాయకులు॥

ఎనిమిదిసంఖ్యలుగలవి.

అష్టైశ్వర్యములు- దాసీజనము। భృత్యులు। పుత్రులు। మిత్రులు। బంధువులు। వాహనములు। ధనము। ధాన్యము॥

అష్టభోగములు- అన్నము। వస్త్రము। గంధము। పుష్పము। పానుపు। తాంబూలము। స్త్రీ। గానము॥

అష్టకష్టములు- దాస్యము। దారిద్ర్యము। భార్యలేకయుండుట। స్వయంకృషి। చేజాచియడుగుట। అడిగినలేదనుట। అప్పుబడుట। త్రోవనడచుట॥

అష్టసిద్ధులు- అణిమ। మహిమ। గరిమ। లఘిమ। ప్రాప్తి। ప్రాకామ్య। ఈశిత్వము। వశిత్వము॥

అష్టవసువులు- వరుణుడు। వృషభుడు। సహుషుడు। జయుడు। అనిలుడు। విష్ణువు। ప్రభానుడు। ప్రత్యూషుడు॥

అష్టగంధములు- కర్పూరము। కస్తూరి। పునుగు। జవ్వాది। అగరు। పన్నీరు। అత్తరు। శ్రీగంధము॥

అష్టావధానములు- చతురంగము। కవిత్వము। వ్రాయుట। చదువుట। గణితము। సంగీతము। యుక్తిచెప్పుట। వ్యస్తాక్షరి॥

తొమ్మిదిసంఖ్యలుగలవి.

నవబ్రహ్మలు- మరీచి। భరద్వాజుడు। అంగిరసుడు। పులస్త్యుడు। పులహుడు। క్రతువు। దక్షుడు। వసిష్ఠుడు। వామదేవుడు॥

నవరసములు- శృంగారరసము। హాస్యరసము। కరుణారసము। రౌద్రరసము। వీరరసము। భయానకరసము। భీభత్సరసము। అద్భుతరసము। శాంతరసము॥

నవరత్నములు- వజ్రము। వైడూర్యము। గోమేధికము। పుష్యరాగము। మరకతము। మాణిక్యము। నీలము। ప్రవాళము। ముత్యము॥

నవధాన్యములు- వడ్లు। కందులు। పెసలు। మినుములు। నువ్వులు। గోదుములు। అనుములు। ఉలవలు। సెనగలు॥

నవనిధులు- మహాపద్మము। పద్మము। శంఖము। మకరము। కచ్ఛము। ముకుందము। కుందము। నీలము। ఖర్వము॥

పదిసంఖ్యలుగలవి.

మన్మథావస్థలు- కనులజూచుట। మనసుదగులుట। సంకల్పించుట। నిద్రబట్టకుం
డుట।చిక్కిపోవుట। అన్నిటవిసుకుబుట్టుట। సిగ్గువిడుచుట। చిత్తభ్రమ
నొందుట।మూర్ఛనొందుట।మరణమునకుయత్నించుట.

దశదానములు- గోదానము। భూదానము।తిలదానము। హిరణ్యదానము।
ఘృతదానము వస్త్రదానము।ధాన్యదానము। గుడదానము । రౌప్య
దానము।లవణదానము,

పదునొకండుసంఖ్యలుగలవి,

ఏకాదశరుద్రులు-ఉగ్రుడు-సోముడు-శరుడు।మృగవ్యాధుడు। రంతిజుడు। ధి
థికుడు। అహిర్బుధ్న్యుడు।పినాకి। పాదుకేశ్వరుడు।కాపాలికేయుడు।
భీముడు||

పండ్రెండుసంఖ్యలుగలవి,

ద్వాదశాదిత్యులు అర్యముడు।మిత్రుడు।వరుణుడు। అర్కుడు।భృగుడు। ఇం
ద్రుడు।వివస్వంతుడు।పూషుడు।పర్జన్యుడు।త్వష్ట।విష్ణువు।అంశుమంతుడు||

పదునాలుగుసంఖ్యలుగలవి.

చతుర్దశమనువులు- స్వాయంభువమనువు స్వారోచిషమనువు ఉత్తమ
మనువు। తామసమనువు। రైవతమనువు। చాక్షుషమనువు।వైవస్వత
మనువు। సూర్యసావర్ణికమనువు । దక్షసావర్ణికమనువు । బ్రహ్మసా
వర్ణికమనువు।రుద్రసావర్ణికమనువు।ధర్మసావర్ణికమనువు।రౌచ్య
మనువు। భౌచ్యమనువు||

చతుర్దశవిద్యలు ఋగ్వేదము। యజుర్వేదము।సామవేదము। అథర్వణ
వేదము। శిక్ష।వ్యాకరణము ఛందస్సు నిరుక్తము।జ్యోతిషము।
కల్పము మీమాంసాశాస్త్రము। న్యాయశాస్త్రము।పురాణము।
ధర్మశాస్త్రము,

పదునారుసంఖ్యలుగలవి-

షోడశోపచారములు। ఆవాహనము। ఆసనము। పాద్యము అర్ఘ్యము।
ఆచమనీయము।స్నానము। వస్త్రము। యజ్ఞోపవీతము।గంధము।
పుష్పము।ధూపము। దీపము। నైవేద్యము। తాంబూలము।నమ
స్కారము, ఉద్వాసనము||

షోడశకర్మములు- గర్భాదానము। పుంసవనము సీమంతము జాతకర్మము నామకరణము॥ అన్నప్రాశనము। చౌళము। ఉపనయనము। ప్రాజాపత్యము సౌమ్యము। ఆగ్నేయము వైశ్వదేవము। గోదానము। సమావర్తనము। వివాహము। అంత్యకర్మము.

శ్లో॥ గయాంబరీషౌ శశిబిన్ద్వనంగౌ। పృథుర్మరుత్వన్ సుహోత్రః। రామాదిలీపౌ న్నృగరంతిదేవౌ। యయాతిమాంధాతృ భగీరథాశ్చ॥

షోడశమహారాజులు గయుడు। అంబరీషుడు। శశిబిందువు। అంగుడు। పృథువు। మరుత్తు। సుహోత్రుడు। పరశురాముడు। శ్రీరాముడు। భరతుడు। దిలీపుడు। నృగుడు। రంతిదేవుడు। యయాతి। మాంధాత। భగీరథుడు.

పదునెనిమిది సంఖ్యలుగ వి.

అష్టాదశపురాణములు- బ్రాహ్మము। పాద్మము వైష్ణవము। శైవము। భాగవతము। భవిష్యోత్తరము। నారదీయము। మార్కండేయము। ఆగ్నేయము। బ్రహ్మకైవర్తము। లైంగము। వారాహము। స్కాందము। గారుడము। వామనము। మాత్స్యము। కూర్మము। బ్రహ్మాండము.

అష్టాదశోపపురాణములు- సనత్కుమారము। నారసింహము। స్కాందము। శివధర్మము। దౌర్వాసము। నారదీయము। కాపిలము। మానవము। ఔశనసము। బ్రహ్మాండము। వారుణము। కౌశికము। లైంగము। సాంబము। సౌరము। పారాశరము మారీచము। భార్గవము.

విద్యాభివృద్ధినొందిన విద్యార్థులు గాత్రజనులు ఆయాకాలములయందు పఠింపవలసిన శ్లోకములు॥

విష్ణుదర్శనము చేయునపుడు పఠించునది.

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం।
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం।
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం॥

శివదర్శనము చేయునపుడు పఠించునది.

వందే శంభుముమాపతిం సురగురుం వందే జగత్కారణం।
వందే పన్నగభూషణం మృగధరం వందే పశూనాంపతిం।
వందే సూర్యశశాంకవహ్నినయనం వందే ముకుందప్రియం
వందే భక్తజనాశ్రయంచ వరదం వందే శివం శంకరం॥

విఘ్నేశ్వరదర్శనముచేయునప్పుడుపఠించునది

శుక్లాంబరధరంవిష్ణుం।శశివర్ణంచతుర్భుజం। ప్రసన్నవదనంధ్యా
స్సర్వవిఘ్నోపశాంతయే॥ అగజాననపద్మార్కం।గజాన[illegible]హర్ని
అనేకదంతంభక్తానా।మేకదంతముపాస్మహే॥

మహాలక్ష్మిదర్శనముచేయునప్పుడుపఠించు

వందేలక్ష్మీంపరశివమయీంశుద్ధజాంబూనదాభాం। తేజో[illegible]
కనకవసనాంస్వర్ణభూషోజ్జ్వలాంగీం। బీజాపూరా[illegible] కకలశ [illegible]
ద్మందధానా। మాద్యాంశక్తింసకలజననీం విష్ణువామా[illegible]స్థామ్

త్రిపురసుందరిదర్శనముచే[illegible]

ఓంకారపంజరశుకీంఉపనిషదుద్యా[illegible]।
ఆగమవిపినమయూరీంమార్యామంతర్విభావయేగౌరీమ్॥

గరుడదర్శనముచేయునప్పు[illegible]ంచునది

కుంకుమాంకితవర్ణాయ। కుందేందుధవళాయచ। [illegible]వాహననమస్
భ్యాపక్షిరాజాయతేనమః [illegible]

పిడుగు[illegible]నప్పుడు[illegible]ంచునది

అర్జునఃఫల్గునఃపార్థః। కిరీటీశ్వేతవాహనః [illegible]
స్సవ్యసాచిధనంజయః॥ [illegible]

[illegible]

సంధ్యాదీపదర్శనము[illegible]ప్పుడుపఠించునది

దీపంజ్యోతిపరబ్రహ్మ। [illegible]
[illegible] సంధ్యాదీపనమోస్తుతే॥ [illegible]

[illegible]

మూలతోబ్రహ్మరూపాయ।మధ్యతో[illegible]।అగ్ర[illegible]రూపా
య। వృక్షరాజాయతేనమః॥ తులసీ[illegible]
యన్మూలేసర్వతీర్థాని।యన్మధ్యేసర్వ[illegible]వేదా
శ్చ।తులసీత్వాంనమామ్యహం॥ [illegible]ంచునది

అగస్త్యం కుంభకర్ణంచ।శనిం చబడబానలం। [illegible]
స్మ[illegible]మిచవృకోదరం॥ [illegible]పఠించునది

ధన్వంతరిం గరుత్మంతం। ఫణిరాజంచకౌస్తుభం।అచ్యుతంచామృతం
చంద్రం। స్మరేదౌషధకర్మణి॥

శరీరేజర్ఝరీభూతే। వ్యాధిగ్రస్తేకళేబరే
అవుషధంజాహ్నవీతోయం। వైద్యోనారాయణోహరిః

ఇంటినుంచికార్యార్థముగాపోవునపుడుదుశ్శకునవాశంబుగా పఠించునది

యశ్శివోనామరూపాభ్యాం యాదేవీసర్వమంగళా। తయోస్సంస్మరణాత్పుంసాం। సర్వతోజయమంగళం॥ లాభస్తేషాంజయస్తేషాంకుతస్తేషాంపరాభవః। యేషామిందీవరశ్యామో। హృదయస్థోజనార్దనః। అగ్రతఃపృష్ఠతశ్చైవ। పార్శ్వతశ్చమహాబలౌ॥ ఆకర్ణపూర్ణధన్వానౌ। రక్షేతాంరామలక్ష్మణౌ॥ సన్నద్ధఃకవచీఖడ్గీ। చాపబాణధరోయువా। గచ్ఛన్మమాగ్రతోనిత్యం రామఃపాతుసలక్ష్మణః॥

—❖❖❖—

శ్యామలాదండకము.

మాణిక్యవీణాముపలాలయంతీం మదాలసాంమంజులవాగ్విలాసాం మాహేంద్రనీలద్యుతికోమలాంగీం। మాతంగకన్యాంమనసాస్మరామి॥ చతుర్భుజేచంద్రకళావతంసే। కుచోన్నతేకుంకుమరాగశోణే। పుండ్రేక్షుపాశాంకుశపుష్పబాణ। హస్తేనమస్తేజగదేకమాతః॥ మాతామరకతశ్యామా। మాతంగీమధుశాలినీ। కుర్యాత్కటాక్షంకల్యాణీ। కదంబవనవాసినీ॥ జయమాతంగతనయే। జయనీలోత్పలద్యుతే। జయసంగీతరసికే జయలీలాశుకప్రియే॥ ❖ ❖ ❖ ।

దండకము॥ జయజననీసుధాసముద్రాంతహృద్యన్మణిద్వీపసంరూఢబిల్వాటవీమధ్యకల్పద్రుమాకల్పకాదంబకాంతారవాసప్రియేకృత్తివాసప్రియేసాదరారబ్ధసంగీతసంభావనాసంభ్రమాలోలనీపస్రగాబద్ధచూలీసనాథత్రికేసానుమత్పుత్రికేశేఖరీభూతశీతాంశురేఖామయూఖావళీబద్ధసుస్నిగ్ధనీలాలకశ్రేణిశృంగారితేలోకసంభావితేకామలీలా ధనుస్సన్నిభభ్రూలతాపుష్పసందేహకృచ్చారుగోరోచనాపంకకేళీలలామాభిరామేరమేప్రోల్లసద్వాళికామౌక్తికశ్రేణికాచంద్రికామండలోద్భాసిగండస్థలన్యస్తకస్తూరికాపత్రరేఖాసముద్భూతసౌరభ్యసంభ్రాంతభృంగాంగనాగీతసాంద్రీభవన్మంద్రతంత్రీస్వరేభాస్వరేవల్లకీవాదనప్రక్రియాలోలతాళీదళాబద్ధతాటంకభూషావిశేషాన్వితేసిద్ధసమ్మానితేదివ్యహాలామదో

రితాశేషలోకాభివాంఛాఫలే స్వేదబిందూల్లసత్ఫాల లావణ్యనిష్యంద సందోహసందేహకృన్నాసికామౌక్తికే సర్వమంత్రాత్మికే కుందమందస్మితోదారవక్త్రస్ఫురత్పూగకర్పూరతాంబూలఖండోత్కరే శ్రీకరే కుందపుష్పద్యుతిస్నిగ్ధదంతావళీనిర్మలాలోలకల్లోలసమ్మేళనస్మేరశోణాధరే చారువీణాధరే సులలితనవయౌవనారంభచంద్రోదయోద్వేలలావణ్యదుగ్ధార్ణవావిర్భవత్కంబుబింబోకభృత్కంధరే సత్కలామందిరే బంధురచ్ఛన్నహారాదిభూషాసముద్యోతమానానవద్యాంగశోభే శుభే రత్నకేయూరరశ్మిచ్ఛటాపల్లవప్రోల్లసద్దోర్లతారాజితే యోగిభిః పూజితే విశ్వదిఙ్మండలవ్యాప్తిమాణిక్యతేజస్ఫురత్కంకణాలంకృతే సాధుభిస్సత్కృతే వాసరారంభవేలాసముజ్జృంభమాణారవిందప్రతిద్వంద్విపాణిద్వయే సంతతోద్యద్దయే దివ్యరత్నోర్మికాదీధితిస్తోమసంధ్యాయమానాంగులీపల్లవోద్యన్నఖేందుప్రభామండితే ప్రోల్లసత్కుండలే తారకారాజినీకాశహారావలిస్మేర చారుస్తనాభోగభారానమన్మధ్యవల్లీవలిచ్ఛేదవీచీసముల్లాససందర్శితాకారసౌందర్యరత్నాకరే శ్రీకరే హేమకుంభోపమోత్తుంగవక్షోజభారావనమ్రే త్రిలోకావనమ్రే లసద్వృత్తగంభీరనాభీసరస్తీరశైవాలశంకాకరశ్యామరోమావళీభూషణే మంజుసంభాషణే చారుశింజత్కటీసూత్రనిర్భర్త్సితానంగలీలాధనుశ్శింజినీడంబరే దివ్యరత్నాంబరే పద్మరాగోల్లసన్మేఖలాభాస్వరశ్రోణిశోభాజితస్వర్ణభూభృత్తలే చంద్రికాశీతలే వికసితనవకింశుకాతామ్రదివ్యాంశుకచ్ఛన్నచారూరుశోభాపరాభూతసిందూరశోణాయమానేంద్రమాతంగహస్తార్గళే శ్యామలే కోమలస్నిగ్ధనీలోత్పలోత్పాదితానంగతూణీరశంకాకరోదారజంఘాలతే చారులీలాగతే నమ్రదిక్పాలసీమంతినీకుంతలస్నిగ్ధనీలప్రభాపుంజసంజాతదూర్వాంకురాశంకిసారంగసంయోగరింఖన్నఖేందూజ్జ్వలే ప్రోజ్జ్వలే దేవదేవేశదైత్యేశయక్షేశభూతేశవాగీశకోణేశవాయ్వగ్నికోటీరమాణిక్యసంఘృష్టబాలాతపోద్దామలాక్షారసారుణ్యలక్ష్మీగృహీతాంఘ్రిపద్మద్వయే అద్వయే సురుచిరనవరత్నపీఠస్థితే సుస్థితే శంఖపద్మద్వయోపాశ్రితే ఆశ్రితే దేవి దుర్గావటుక్షేత్రపాలైర్యుతే మత్తమాతంగకన్యాసమూహాన్వితే భైరవైరష్టభిర్వేష్టితే దేవి వామాదిభిస్సంశ్రితే లక్ష్మ్యాదిశక్త్యష్టకైస్సేవితే భైరవీసంవృతే పంచబాణేన రత్యా చ సంభావితే ప్రీతిశక్త్యా వసంతేన చానందితే భక్తిభాజాం పరం శ్రేయసే కల్పసే ఛందసామోజసే భ్రాజసే యోగినాం మానసే ధ్యాయసే గీత

విద్యావినోదావిన్యాస్తైనకృష్టైనసంపూజ్యసే భక్తిమచ్చేతసా వేధసా స్తూయసే విశ్వహృద్యేనగద్యేనపద్యేనవాద్యేనవిద్యాధరైర్గీయసే యక్షగంధర్వసిద్ధాంగనామండలైర్మండితే సర్వసౌభాగ్యవాంఛావతీభిర్వధూభిస్సురాణాంసమారాధ్యసే సర్వవిద్యావిశేషాన్వితంచాటుగాథా సముచ్చారణంకణ్ఠమూల్లోలసద్వర్ణలేఖాన్వితంకోమలం శ్యామలోదారపక్షద్వయంతుండశోభాతిదూరీభవత్కింశుకాభంశుకంలాలయంతీ మివక్రీడసే పాణిపద్మద్వయేనాపరేణాక్షమాలాగుణస్ఫాటికజ్ఞానసారాత్మకంపుస్తకంబిభ్రతీయేనసంచింత్యసే చేతసో సత్యవక్తాభవత్యద్యపద్యాత్మికా భారతీనిస్సరే యేనవాయీనసానాభాకృతిర్భావ్యసే సోపిలక్ష్మీ సహస్రైః పరిక్రీడితేకింనసిద్ధ్యేద్వపుశ్శ్యామలంకోమలం చారుచంద్రావచూడాన్వితం తస్య స్తనాభోగసరోవారిధస్తస్య కేళీవనంనందనంతస్య భద్రాసనం భూతలంతస్య దిగ్దేవతాకింకరీతస్య వాచాకరీశ్రీస్స్వయం సర్వయంత్రాత్మికే సర్వతంత్రాత్మికే సర్వముద్రాత్మికే సర్వశక్త్యాత్మికే సర్వవర్ణాత్మికే సర్వరూపేజగన్మాతృకే హేజగన్మాతృకే పాహిమాంపాహిమాంపాహి॥

జాబులు వ్రాయుప్రకరణములు

స్మార్తులలో వైదికులుపరస్పరము వ్రాసుకొను క్రమము

శ్రీమద్యజనయాజనాధ్యయనాధ్యాపకదానప్రతిగ్రహ నిగ్రహషట్కర్మ నిరతులైన వేదమూర్తులైన ఫలానివారికి ఫలానివారు నిత్యం త్రికాలములయందును అనేకనమస్కారంబులు జేసి చేయంగలవిన్నపములు మేము ఇచ్చట ఫలానిదినమువరకు లేకఫలానిపేరుగల స్థలమందు కుశలము అచ్చట మీకు కలసంతోషాతిశయములకును లేక క్షేమాతిశయములకును లేక శుభసిద్ధులకును లేక సౌఖ్యసిద్ధులకును లేక అభ్యుదయంబులకును లేక భవదీయమంగళ ప్రమోదంబులకును వ్రాయించి పంపుతు రావలెను

ఈమిది తెలిపినగాను దేస్మార్తులకు యితరజాతులగు క్షత్రియాదులు వ్రాయునెడల నిత్యం త్రికాలములయందును అనేకనమస్కారములు అను మాటకు బదులుగా అనేకదండములని వ్రాయుచున్నారు.

లౌకికులయందు వైదికులు వ్రాయు క్రమము

శ్రీమద్యజనయాజనాధ్యయనాధ్యాపకదానప్రతిగ్రహనిగ్రహషట్కర్మనిరతులయిన రాజమాన్యరాజపూజిత రాజశ్రీబ్రహ్మశ్రీసంపన్నులయిన ఫలానివారికి సమస్తసకలసామ్రాజ్యలక్ష్మీవిభవాతిశయములకు వ్రాయించిపంపించునదు గాలెను [illegible]

మీద జెప్పినవక్కాణలు సంగ్రహముగా వ్రాయుక్రమము

శ్రీమద్వ్యజనాదిషట్కర్మనిరతులయిన-వే-రా-రా- బ్రహ్మశ్రీ-సం॰ పలాని వారికి తక్కినవిషయములు మునుపువ్రాసినతీరు

పుత్రుడు తమ్ముడు బావమరిది మొదలయినతక్కువవయస్సుకల దేహసంబంధులకు వ్రాయుక్రమము

శ్రీమతు పలాని వారు నాపుత్రుడగు-చి-పలాని వారికి: సకలశ్రేయస్సులుగలుగునటుల ఆశీర్వదించివ్రాయుడ మేమన్నను

శ్రీరస్తు-చి-పలానివారిని పలానివారు చిరంజీవిసహ స్రాయుష్యుగాను ఆశీర్వదించువ్రాయుడు మేమనగా

క్షత్రియాదులు తక్కువవయస్సుగల మీద జెప్పిన దేహసంబంధులకు వ్రాయునెడల ఆశీర్వచనంబులు అనుమాటకు బదులుగా దీవెనలనియు ఆశీర్వదించి అనుమాటకు బదులుగా దీవించియనియు వ్రాయవలెను

స్మార్తులలో కేవలలౌకికులగు నియోగులకు వైదికులు వ్రాయు క్రమము

ఉత్తమపక్షము

శ్రీమదఖండితలక్ష్మీప్రసన్నులయిన ఆశ్రితవిద్వజ్జనపోషకులయిన రాజమాన్య రాజపూజిత మహారాజరాజశ్రీ సం॰ న్నులగు పలానివారికి తమము ఖ్యాశ్రితులగు పలానివారు సకలశ్రేయస్సులుగలుగునటుల అనేక వేదోక్తాశీర్వచనములు చేసి చేయుంగల విన్నపములు మేమున్న యిచ్చట తమవిశ్వాసాతిశయమువల్ల క్షేమము తమ చ్ఛాటితమ సకల సామ్రాజ్యలక్ష్మీవిభవాతిశయములకు వ్రాయించిపంపుచు రావలెను

క్షత్రియాదులు మీద జెప్పిననియోగులకు వ్రాయునెడల పలానివారికి పలానివారు అనేకదండములు పెట్టి చేయుంగల విన్నపములని వ్రాయవలెను ఇదితప్ప తక్కినవక్కాణములు సమానము

మధ్యమపక్షము

శ్రీమదఖండితలక్ష్మీప్రసన్న రాజమాన్య రాజపూజిత మహారాజరాజశ్రీసంపన్నులయిన పలానివారికి పలానివారు సకలశ్రేయస్సులుగలుగునటుల వేదోక్తాశీర్వచనములు చేసి చేయుంగల విన్నపములు మేమున్న ఇచ్చట క్షేమము అచ్చటి తమ సకలసంతోషలక్ష్మీవిభవాతిశయములకును వ్రాయించి పంపుచు రావలెను

కేవలలౌకికులగు నియోగులు వైదికులకు వ్రాయుక్రమము

శ్రీమద్యజనాదిషట్కర్మనిరతులయిన వేదమూర్తులైన పలానివారికి

తమ సేవకుడు పలానివాడు అనేకశిరసాష్టాంగ నమస్కారములు చేసిచే యుగల విన్నపములు తక్క సవిసమానములు

పుత్రాదులు మొదలయిన వారికి వ్రాయు క్రమము

శ్రీమద్విజన వేద మాతృగారలయిన తండ్రిగారి దివ్య శ్రీచరణారవిందముల సన్నిధికి బాలుడు తమ పుత్రుడు పలానివాడు నిత్యము తక్కిన విపూర్వవత్తుగానే వ్రాయవలెను

అల్లుండ్రు మొదలయినవారు వ్రాయునప్పుడు తండ్రిగారు అనేమాటకు బదులుగా మామగారి దివ్య శ్రీచరణారవిందముల సన్నిధికి అనియు బాలుడు పుత్రుడు అల్లుడు పలానివాడనియు వ్రాయవలెను

మీద చెప్పిన స్వస్తులకు వ్రాయు క్రమమే మధ్యములకును ఉపయోగింపకొవలసినది

వైష్ణవులు పరస్పరము వ్రాసుకొను క్రమము

ఉత్తమపత్రము

శ్రీమద్వైదిక మార్గప్రతిష్ఠాపనాచార్యోభయవేదాంత ప్రవర్తక శ్రీ వైశాంతజిత్ సదమాద్యనంతకల్యాణగుణ పరిపూర్ణులయిన అస్మత్స్వామి ముఖ అభిమానిర్కి వాస్యప్రాప్త భూతులయి వేంచేసియుండే శ్రీమాన్ పలానివారి తిరువడిత్తాముల సన్నిధికి దాసదాసానుదాస చరమావధి దాసుడు పలానివాడు తాము తడుక్క యుంటూ అనేక దండవంద లుసమర్పించి వ్రాసుకొనే విన్నపము ఇప్పపలాని దినము వరకు దాసవర్గానా క్షేమము అచ్చట దేవరవారి ఉభయవేదాంత భాష్యభగవద్విషయ గ్రంథకాలక్షేపాతిశయములకు శ్రీముఖంబుచే తెలుపవలెను

మీద వ్రాయు శ్లోకముల నడుమ నున్న చెప్పే ఉత్తమ పురుష వాచకములనెల్ల అభిమానియనియు మొదటి నానిని గురించి చెప్పే మధ్యమపురుష వాచకశబ్దముల నెల్ల దేవరలనియు సందర్భానుకూలముగా వ్రాయవలెను

మధ్యమపత్రము

శ్రీమద్వైదిక మార్గ శ్రీమాన్ పలాని వారికి దాసుడు పలానివాడు దండములు సమర్పించి వ్రాసుకొనే విన్నపములు తక్కిన విసమానమేను

వైష్ణవులు స్వాములు మొదలయిన తక్కిన వారందరు వ్రాయు క్రమము

శ్రీమద్వైదిక మార్గ ప్రవర్తకులయిన పలానిగారికి పలానిగారు నమస్కారములు చేసి చేయుగల విన్నపములు తక్కిన దంతయు స్వస్తులు పర

~ ... గొన శ్రీ ... నే ... సను

శూద్రులు రాయునెడల నమస్కారములు అను మాటకు బదులుగా దండములని రాయడము తప్ప తక్కినది సమానమేను

లౌకికమునందుండే శూద్రులకు బ్రాంహణులు రాయుక్రమము

శ్రీమతు పలాని గారు-సకలగుణసంపన్నులయిన మహామేరుసమానాధీరులయిన రాజమాన్య రాజశ్రీ పలాని గారికి సకలశ్రేయస్సులు కలుగునటుల అనేకాశీర్వచనములు చేసి చేయుంగల విన్నపములు తక్కినవి పూర్వపత్త్రముగానే రాయవలెను

శ్రీమతు పలాని గారు పలాని గారికి ఆశీర్వచనములు జేసి రాయడమేమన్నను తక్కిన షయము రాసే యెడల యేకవచనప్రయోగముతోనే రాయవలెను

మీద జెప్పిన బ్రాంహణాదులకు న్యూనాధికవయస్కులుగానుండే క్షత్రియాదులు రాసి యెడలనంతయు దండములని రాయవలెను బ్రాంహణులలోనున్న మీద జెప్పిన పుత్త్రాదులగు సన్నిహిత దేహబంధువులు తప్ప తక్కినగారుగానే యెడలనంతయు నమస్కారములని రాయవలెను అజేత్రిగన్న వైష్ణవులు తక్కువవయస్సుగల గారగు పుత్త్రాదులకును విష్ణుభక్తులగు క్షత్రియాదులకును రాసే యెడల ఆశీర్వాదములనే మాటకు బదులుగా అనేకమంగళాశాసనములని రాయవలెను

ఇదిగాక శంకరాచార్యులు మొదలయిన ఆచార్యుల సన్నిధులకును వెశ్వేరు సంస్థానములకును రాయునెడల వీరివీరి బిరుదులను తెలిసి ఆమాటలను విచారించి రాయవలెను

కలెక్టరు జడ్జీలు మొదలయిన ప్రభువులకు రాయుక్రమము

మహారాజ రాజశ్రీ పలాని-దేశమునకు ప్రిన్సిపాల్ కలెక్టరుయుద్యోగస్థులగు పలాని గారి సముఖమునకుయి చేత్రిగనసమస్తమయిన దొరలకున్ను వీరివీరి యుద్యోగములను తెలియజేసి రాయవలెను

సంస్థానాధిపతులకు రాయునేడల అచ్చటి గురుతుప్రకారము వక్కాణులు రాయుటకు ముందు మహారాజ రాజశ్రీ అని రాయవలెను అట్టి పక్కాణములు తెలియని పక్షమందు మహారాజ రాజశ్రీ-ప-ని-సంస్థానాధిపతుల సముఖమునకు అని రాసినను తప్పు లేదు రాసే యెడలనంతయు మధ్యమపురుష వాచకమగు మీరు అని చెప్పుటకు బదులుగా మేలిన గారు అని రాయవలెను ఆ తే మర్యాద హాలాణ ప్రభువులకు లేదు

లౌకికమునందుండుతురకలకు రాయు క్రమము

సాహేబు మెహర్బాన్ మష్ఫిక్ కదర్దాన్ ఫైజుబఖష్ ఫైజురసాన్ ముఖ్లిస్ సాన్ పలాని సాహేబులకు అనేక సలాములు చేసి రాసుకొనేవిన్నపము

తురకలు తక్కిన బ్రాంహణాదులకు రాయునెడలనున్ను మీద జెప్పిన వక్కాణమే రాయుచున్నారు

మరిన్ని కొందరు జాబులు రాయునెడల చాల స్తుతిపరమగు సంస్కృతపదముల జేర్చి రాసెదరు అట్టిగురుతు సాధారణముగా లేనందుననున్ను హేయములగు స్తుతులచే మనుష్యులను బ్రెంచేశిగురుతు వివేకజనులకు శ్రేయమావహముగాదనిన్ని దలచి వీటిని యిందు బ్రకాశపరచలేదు

అర్జీలు రాయవలసిన పద్ధతి

మహారాజరాజశ్రీ కలెక్టరు దొరగారి సముఖమునకు

నంబరు దారోగా రాసుకొనిన అర్జీ విన్నపము

కోతారు మజుకూరిలో నంమకు పండించే భూములయొక్క తరహాలున్ను నంమకు పండించే క్రమమును ఖుల్లుసుగా దెలియజేయవలెనని క్రిందటినెల ౨౮ తారీఖు వహుకుందయు చేయించిరి గనుక అందునగురించిన సంగతులు తమకు విశదమగుటకయి యీదిగువ రాసుకొన్నాను

ఈకోతారులో నంమకు పండించే భూమి తియ్యావెలిగ తెల్లయనియు నవిటి వెలిగ తెల్లయనియు రెంతువిధములు తియ్యవెలిగ తెల్లభూమిలో శ్రేష్ఠమయిన తెల్లవుప్పు పండుచున్నది నవిటి వెలిగ తెల్లభూమిలో పండేవుప్పు ప్రజబ్బగా వుంటును వర్షాకాలము అఖరయి యెండలు ముదిరినట్టుగానే పుష్యమాసములో పాత్తుషరువు చేయబడుచున్నది గనుక మళ్లిలో వర్షాకాలము నవర్షపూరాడికనున్ను ముందుగా దీయించి మళ్లు బాగా పరచి మడినాడు వళ్లు బాగా నానేనిమిత్తము కొంచెముగా నీరుకట్టి గళ్లపూసి మూడోనాడు అంగుళన్నరలోతు గరికెచెక్కలతో ద్రొవ్వి సాయంకాలము వేళ అంగుళములోతు పనీరు పెట్టెదరు నాలుగోరోజు మొదలుకొని ఆదోరోజు పర్యంతము గుంతలజీల పరుసగా తొక్కెదరు తొమిదోరోజున సంతకు పూర్వమే షాలములలో యెండచేత కాగియున్న నీరు అంగుళములోతున మళ్లకు కట్టెదరు పిమ్మట నాలుగోరోజున మెద్రగా కొంచెము నీరుతో ఉప్పు సూటిగా పండుచున్నది అది మొదలుకొని నాలుగు రోజుల పర్యంతము వుప్పు బాగా తొక్కి మరల సదరహీ నీరుకట్టెదరు అట్టు

పిమ్మట్టుక్కొన్నాలగురోజులకు ఉప్పుబాగా పండుచున్నది. ఇరువదిమూడవ రోజు మొదలుకొని ఇరువదియైదవరోజువర్యంతముక్కమూడురోజులు సదరహీ. ఉప్పు అంటబెట్టిపొయ్యేలాగున బల్లలతో దిమ్మిస్సాచేసి ఒక అంగుళము లోతున మగలనీరుకట్టెదరు నాలుగోరోజు ఉదయాన ఉప్పు తీతకువస్తున్నది గనుక పాతిక అంగుళమునీళ్లుప్పుండగా చాపగట్టుమీదికితీసి రెండు ఘామములపర్యంతము ఆడేలాగున వుండనిచ్చి తరువాత భరంతు డిబ్బమీద పడనేసి గరిశెలకు సరిపడేలాగున గెండ్లుపోసి వర్షాలవల్ల ఉప్పుజారకుండా ఆరువ్రగెడ్డితో గెండ్లునేసెవరుక్కగనుక ఈసంగతులు తమచిత్తమునకు విశదముగా గలందులకు విన్నపము వ్రాసుకొన్నాను-

నమ్మకదారో గాను-

క్రిందటి నెలలో నీవు వ్రాసికొనిన పలాని నంబరుగల అర్జీ దాఖలైనది- అందులో నమ్మకసాక్షను గురించి వ్రాసిన క్రమము యావత్తును బహుయుక్తముగాగనుపడుచున్నది గనుక హోలుసాలాన సాక్షుషురువు చేయుటకు సెలవివ్వడమైనది కొత్తారు మజుకూరులో రోజుకు రేవు- ౧౫- ఎందరుపనిచేసేదిన్ని ఎంతమాత్రము ఉప్పుపండేదిన్ని విభజనముగా తెలిసేలాగున రోజుబకీరుమా హుజూరుకు పంపవలెను మరియు కారెములు కట్టు నిమిత్తము అయివది వ్రాళ్లు సరంజామా చేయించుటకు పరగణాలా ఖానాహొస్తాదరు పేర వ్రాయించిన హుకుమును అవిచారుపరచుటకు వారిఖర్చులనిమిత్తము ఇరువదియైదు రూపాయిలును ఇంగతో పంపియున్నాము. గన.కమొట్టేనసంగతి మాకు రిపోర్టు చేసే గలవలసినది-

మహారాజ రాజశ్రీ కలెక్టరు దొరగారి సముఖమునకు

పరగణా అమీను వ్రాసికొనిన అర్జీ విన్నపము-

మాలీమొక్కద్దమాను గురించిన సర్కారు నౌకరు గ్రామ మిరాసీదారు విచారించేవనులనున్న రైతులయొక్క ఆసవాలున్న పరగణా వద్దాకా కయిఫియ్యతున్న ఖుల్లసుగా తెలియజేయవలసినదని ఈ నెల ౧౦ తారీఖున దయచేయించిన హుకుం ప్రకారము తమచిత్తానకు విశదముకాగలందులకు ఈక్రింద వ్రాసికొనుచున్నాను-

ఈపరగణా శివాల్లు సమేతు అయివదియైదు గ్రామములు - వాటిలో అయిసర్వాగ్రహారములును - మూడు బిల్మక్తా మొఖాసాలును - రెండుకట్టుబడిమొఖాసాలును- నలువది తొమ్మిది ఫస్తుఆమానిగ్రామములు - వీటివల్ల సాలుకు ఏబదివేల రూపాయిలు శిస్తుఅవుచున్నది- వీటియందు గమారము గ్రామము ౧౫ మొప్పని ఆసామిలుమొదలు నూటిపర్యంతము కడింగైతులు

వున్నారు- వారిలో మోతుబరి ఆసాములకు ఆసామీ ౧కి- ఎనిమిదివిడిచి కట్టుగకలు మొదలు పండ్రెండు పర్యంతమును- మధ్యస్థులగు ఆసాములకుమూడర కట్టుగకలు మొదలు ఆరుపర్యంతమును నాదరు ఆసాములకు ఒకటెద్దు పింటిఅరక- ఈనాప్రకారముగ నున్నవి- ఈనాదారు రైతులు ఇతరుల సహాయము లేనిది తమపొలాలు దున్నుకోలేరు గనుక మరియొక రైతుకు తాము సహాయులై అతని పొలాలుదున్ని- అతని అరకలచేత తమపొలాలు దున్నించుకొనుచున్నారు- యీవిషయమందు ఒకరిఉపకారము ఒకరికి పరస్పరము వుంటున్నది- కాబట్టి వారివారి పొలాలలో పండినపంటవారే అనుభవించుచున్నారు-

పెద్దకాపుఅయినవాడు గ్రామవ్యవహారము యావత్తు విచారించుచు రైతులలో బుట్టేకలతలు పరిష్కరించుచు పోలీసువనులు చూచుచు మరియును తమగ్రామములో జమ కావలసిన సర్కారుపైకము వసూలుచేసి అమీను వద్దికి పంపించుచున్నాడు- గ్రామకరణము- పెద్దకాపుతో కలిసి వ్యవహారము విచారించుచు- ఆయా రైతులయొక్క వ్యవసాయపు లెక్కలను - అందు నగురించిన కమామిషు యావత్తు వ్రాయుచున్నాడు - మరియు వడ్లవాడు- కమ్మరి- చాకలి- మంగలి- మాదిగవాడు- వెట్టివాడు - మొ|| ప్రాయశః ప్రతి గ్రామములోనువుంటున్నారు - వీరుచేసే చాకిరీనిమిత్తము వీరలకు మాన్యాలైనను ఉభయరాశిని కళ్లంవద్ద మేరలైనను జరుగుతున్నవి-

సర్కారుదస్తు అయ్యే సాగాదినుసు పంటలనునాలుగు తరగతులుగా యేర్పడివున్నవి అందులో మొదటిది- పొలములో అన్నివిధములైన వరి మహాస్సాలు- రెండవది- మెట్టలో జొన్నలు- సజ్జలు- ఆముదాలు- చిట్టాముదాలు ప్రత్తి- మొక్కజొన్న- కందులు- సెనగలు- ఉలవలు- పెసలు మొదలైన మెరకదినుసులు- మూడవది - జరీబులో పొగాకు- మిరపకాయలు- కసూబా- తెల్లగడ్డ- నీరుల్లి- చిలగడదుంప మొదలైనవి- నాలుగవది- ఫలవృక్షములు- అనగా గొప్పచెట్లు- వెలగచెట్లు- కొంకుడుచెట్లు- చింతచెట్లు- మొదలైనవి - నల్లవరి శరగాయి తెల్లవరి మహాస్సాలకు చెరువులు కాలువలు వగైరాల నీటి ఆసరా చాలా కావలసియున్నది మెరకదినుసులు యావత్తు అప్పుడప్పుడు కురిసేవర్ష జలములను పొందుచును పండుచున్నవి- జరీబుకు తోటలలోనూ బావులనుంచి నీళ్లు తోడుచున్నారు - యీపంటలన్ని ఫలమునకు వచ్చినతోడనే అంచనదార్లు అంచనావేసిన తరువాత రైతులు మహాస్సాలు కోసి కుప్పలువేయుటకు సెలవు ఇవ్వబడుచున్నది. అటుపిమ్మట కయిలుదార్లను దగ్గిర వుంచుకొని కళ్లా కయిలు చేయించి సర్కారు అంచనా ప్రకారము జారీ తవల ప్రకారము రైతులవద్దపైకము వసూలు చేయబడుచున్నది - తమ

చిత్తానకు విశదమగు నిమిత్తము నిచ్చ వ్రాసికొన్నాను- చిత్తగించవలెను.

ఛందోవిషయము,

దీర్ఘము-ప్లుతము- పూర్ణానుస్వార పూర్వవర్ణము- జిహ్వామూలీయోప ధ్మానీయ పూర్వాక్షరము- సంయుక్తాద్యము - విసర్గకమును - గురువులు. ఉదాహరణములు- రా- మా శ్రీ- ఉందు- యశఃకోమంది- తపఃఫలము ఇత్యాదులు- ఇత్యాదులూహ్యములు- హ్రస్వము- తెలుగుపదము యొక్క మొదటిజడ్డక్కరమునకు ముందున్న యక్షరమును- అద్రువ చిద్రువ ఘనశబ్దముల తొలియక్కరములను లఘువులు ఉదా- అ- కి- ఇదిత్యాదులు అద్రుత- చిద్రుత- ఇత్యాదులు- రేఫయుక్తమైన యక్షరంబునకుం బూర్వవర్ణము గురువౌండెడి లఘువౌండెనగు ఉ మధుద్రవము - నిరూఢపక్ష ఇత్యాదులు గురువునకు- గ- లఘువునకు-ల-సంజ్ఞలు ఇందువల్ల, రెండుగురువులు- గగ- రెండులఘువులు- లల- గురువును లఘువును- గల- గ్ల - లఘువును గురువును- లగ-ల్గ- అనం బడు- లఘువునగోకకోలగిటును- రెండులఘువు లొకగురువునకు సమానము గాన నా రెండునకు గూడ నగ్గురువునకు నెలవలెయు సంజ్ఞలు - ఉల ఘువు।, గురువ ∪, ఇటూహ్యము, కొన్ని గురువులయొక్కయైనను, గొన్ని లఘువులయొక్కయైనను, గొన్ని గురులఘువుల యొక్కయైనను - గుంపుగణ మనంబడు- గణములు- నిసర్గములని మాత్రగణములని యుపగణములనిమూం డు విధముల నుండును- మ- య- ర- స- త- జ- భ- న- లు నిసర్గగణము లు- లఘువర్ణ సంఖ్యాకములు మాత్రా గణములు - సూర్యచంద్రేంద్రగణ ములుపగణములు,

నిసర్గణములు-	తన్నామదేశములు-		ఉదాహరణములు-
∪ ∪ ∪	మగణము	మ,	శ్రీరామా-
। ∪ ∪	యగణము-	య,	మహేశా-
∪ । ∪	రగణము-	ర,	మ్రొక్కెదన్
। । ∪	సగణము-	స	కనుమా-
∪ ∪ ।	తగణము-	త,	సీతాంశ,
। ∪ ।	జగణము-	జ,	భరింపు,
∪ । ।	భగణము-	భ,	నామోట
। । ।	నగణము-	న,	పనుము,

గలమునకు హగణమనియు- లగమునకు వగణమనియు- విశేషనామములు గలవు- నగణ హగణములు సూర్యగణములు- నల- నగ- సల భ-ర-త- లింద్రగణములు- మలఘు- రల- రగ- తల- తగ- నవ- నహ- భల-భగురు-సలల నలల- నగగ- సవ-సహ- లు చంద్రగణములు-

గణబద్ధమైన నాలుగు పాదములంగలిగియుండునది పద్యము- వృత్తము జాతి- ఉపజాతియనను - ము త్తెరగులం బద్యములుండును - అందువృత్తములు- నాలుగు పాదములందును సమానములైన నిసర్గణములను - మఱియొకటి రెండు గురులఘువులను గలిగి - యతిప్రాసములతోడం గూడుకొని యుండును- పాదాదివర్ణమునకుం దానివలెం దత్పాదమునందు నియత స్థానంబులనుండు స్వరమైత్రిగల యొకటి రెండువర్ణములకును యతియని సంజ్ఞ - యీ యతియే విరతి- విశ్రాంతి విశ్రామము-విశ్రమము- శ్రాంతి- విరమణము- విరమము- విరామము-వళి-వడి- యనిచెప్పంబడు - యతి సంయుక్తాక్షరమగు నేసం దేవర్ణమైన సంగ్రహింపనగు ప్రాసము పాద ద్వితీయాక్షరము - ఇది నాలుగుపాదములందుం నొక్కటిగానే యుండును యీనియమము హల్మాత్రమునకేకాని యచ్చునకులేదు - యతిప్రాసభేదంబులు పెక్కులు గలవు, సంయుక్తాక్షరములు ప్రాసమగుచోం దత్పూర్వవర్ణము హ్రస్వమైనండె దీర్ఘమైనను నుండందగు.

ఉత్పలమాల, భ ర న భ భ ర వ గణములు- పదియవ యక్షరము యతియును గలది,

భ ర న భ భ ర వ

ఉదా- సత్వర - జస్తమోగుణవ - శస్థితిం గైకొని లీలనీ- వ బ్రహ్మ,

చంపకమాల, న జ భ జ జ జ ర గణములు, పదునొకండవ యక్షరము వళియును గలది-

న జ భ జ జ జ ర

ఉదా- గుణము- సలస్త-కంబునన- గోటి- యుగంబు- నగేలు - దారథి

మత్తేభవిక్రీడితము, స భ ర న మ య వ గణములును - పదునాలుగవ యక్షరము విరామమును గలది-

స భ ర న మ య వ

ఉదా- అనిన- వ్రాఘవ-కుంజరుండు-ముని- నా-ధాగ్రే- సరుంజూ- చియిట్లు

శార్దూలవిక్రీడితము- మ స జ స త త గ ములును- పదమూడవయక్షరము విశ్రామమును గలది,

మ స జ స త

ఉదా, జ్యానాదం, బునిశా- తహేలి- పటలీ- సంఘట్ట- రావంబు- షం।

ఈపై నాలుగు పద్యములలో, ఉత్పలమాల పాదము మొదటి గురువును రెండులఘువులుగా మార్చినఁ జంపకమాల చరణ మగును. శార్దూల విక్రీడిత పాదాద్యక్షరంబగుగురువును రెండులఘువులుగా గ్రహించిన మత్తేభ విక్రీడితచరణమవును.

మాలినీవృత్తము- న న మ య య గణములును- తొమ్మిదవయక్షరము విరతియుంగలది,

న న మ య య

ఉదా- అమర- శిఖరి- హేలా_ హా- రిధైర్యం- దవార్య। క్రి-

కందము, ఇది- ఆరు తెఱంగుల నుండును. అందు సహజ కందము, నాలుగేసిమాత్రలుగల భ - జ స - నల- గగ ములలో మొదటి పాదమున మూఁడుగణములను- రెండవ పాదమునందైదుగణములను గలిగియుండును- రెండవపాదమునఁ బ్రథమ చతుర గణాద్యక్షరములు యతులు- బేసి జగణం బుండదు- మఱియు రెండవచరణంబున మూఁడవది నలమొండె జగణ మొండె నుండెను- ఆ రెండవ చరణము యొక్క తుదం- గురువుండెడి - ఈనియమమే తక్కినసగమునకునగు బ్రాసాక్షరముసంయుక్తముగానిచోఁ బాదాద్యక్షరములన్నియు హ్రస్వములుగానొండె నన్నియుం దీర్ఘములుగానొండె నన్నియుంబూర్ణబిందుపూర్వములుగానొండె నుండెడిని- ఇన్నినియమములకులో బడి యాయాపాదములందు నేగణములైననుండవచ్చును.

నల స సల నల గగ జ గగ స

ఉదా. అనుపలు- కులక- చ్చేరుపకి,। దనుజుల లోఁబుట్టినీవు ధర్మం-బుమనం

వృత్తములందును కందములందును బ్రాసయతిలేదు.

తేటగీతి, ఒకసూర్యగణము రెండింద్ర గణములు రెండు సూర్యగణములుం గ్రమముగాను- నాలవగణముయొక్క యాద్యక్షరము విరామము గాను- బ్రతిపాదంబున నుండెడు- ఈగణ యతి నియమము - నాల్గుచరణంబుల స్సమానము,

హ నల భ న హ హ భ నల న హ

ఉదా, ధర్మ- నియతికి- మెచ్చితి.దపము- పండె - వత్స. నీమది-వలసిన-వర ముగోను,

ఆటవెలది, మూఁడు సూర్యగణములు రెండింద్ర గణములు వరుసగా మొదటిపాదంబున నుండును - రెండవ చరణంబున నైదు సూర్యగ

తే

స్థలవగణము యొక్క యాద్యక్షరము యతి-
గాంబున్నయెడ నగణములకు ప్రాస్యము.

హ న హ ర నల హ హ హ న

ఉదా- ఇవ్వి, ధమున- శంభుం- దవ్విథీ, మణుంబ్రిటుం జేసి - కుంబ - కర్ణుం- జేసం- బిలువ-

సీసము, ఇది యేడు తెలుంగుల నుండును - అందు సమసీసము- ఆఱింద్రగణములును రెండు సూర్యగణములును క్రమముగాఁ బ్రతిపాదంబున నుండును- అందు బేసినంకెల ౧. ౩. ౫. ౭. గణముల యొక్క యాద్యక్షరములు యతులు- పాదము యొక్క పూర్వోత్తరార్ధంబుల యవి సమముగా నొండె వేర్వేరుగా నొండె నుండు. ఇట్టి నాలుగు పాదంబులకుం బిమ్మటఁ దేటగీతి యేని- ఆటవెలంది యేనిఁ గూడ నొకపద్యమగును-

హ భ నగ లస త భ హ న

ఉదా, ఇంద్రాదులు- ధర్మ్యతు- తెలెశఁగంబు- ధిక్కరిమ- జీవుంబు ... నను- ణేష ... సుల-

---

భూగోళవిషయము,

భూగోళశాస్త్రము అనఁగా భూతలమునకు సంబంధించు దేశ సముద్రాదులను వివరించునది- వెలగపండువలె గుండ్రముగా నున్న భూమియొక్క పైభాగము మూఁడు పాళ్లు నీళ్లుగలిగి ఒక్కపాలు అగపడుచున్నది భూమి ఏష్యా యూరోపు- ఆఫ్రికా- ఓసియానియా- అమెరికా అని ఖండములయిదు- అందు మొదటి నాలుగు పూర్వార్ధగోళమున - తక్కినది పశ్చిమార్ధగోళమున ఉన్నవి- ఏష్యాఖండము ౬౭౦౦- మైళ్ల పొడవును- ౫౮౦౦ మైళ్ల వెడల్పు జనసంఖ్య ౬౨ కోట్లు- దేశములు- రష్యా- చీనా రాష్ట్రము- జపాను- తూర్పిందియా- హిందుస్థానము- అఫగనిస్థానము - బెలూచిస్థానము - పారసీకము- తార్తారము- తురుష్కము- యవనము- హిందుస్థానము ౯౦౧ మైళ్ల నిడివియు ౧౫౦౦ మైళ్ల వెడల్పు- జనసంఖ్య ౨౮ కోట్లు- ఇది మిక్కిలి ఘనత నొందిన ఇంగ్లీషు చక్రవర్తి యొక్క పాలనకు లోబడి- బంగాళము- మదరాసు- బొంబాయి అను మూఁడు ప్రధాన రాష్ట్రములుగా- విభజింపఁబడియున్నది-

మదరాసు రాష్ట్రము హిందూదేశమునకు దక్షిణభాగము- ఇది దాదాపుగా దక్షిణహిందుస్థానమంతయు- దక్కనులోని యుత్తర సర్కారులను కలిసిన రాష్ట్రము- జనసంఖ్య ౩౧౨౦౦౦౦౦- ఇది ఆంగ్లేయుల పాలనకు లోబడిన దేశము ఇరువదియొక జిల్లాలుగా విభజింపబడియున్నది- గంజాము- విశాఖపట్టణము- గోదావరి- కృష్ణా- నెల్లూరు- చెన్నపట్టణము- చెంగల్పట్టు- గుంటూరు-

తంజావూరు- మధుర- తిరునెల్వేలి- మలయాళము-

లు- బళ్లారి కడప- చిత్తూరు- సేలము తిరుచినాపల్లి- కోయంబత్తూరు-
నని జిల్లా అనగా కలెక్టరు నధికారముక్రింది దేశము- వీనిలో పదునొకంటి
జిల్లాలు తూర్పుసముద్రతీరమునను- రెండు పడమటిసముద్రతీరమునను- ఎనిమి
దిమధ్య నున్నవి- ఈజిల్లాలలో అచ్చటచ్చట పెక్కుజమీనులు గలవు- ఇంగ్లీ
ఆంగ్లేయులచే సంరక్షింపబడిన అన్యదేశసంస్థానములును చేరియున్నవి-
మైసూరు తిరువాన్కూరు కొచ్చి- పుదుక్కోట- కొడగు- బనగానపల్లె- అనునవి
కొండలు- పశ్చిమసముద్రతీరమున పడమటికనములను- తూర్పుతీరమున తూ
ర్పుకనములును- సేలముజిల్లాలో సేరురా కొండయును- కోయంబుత్తూ
రుజిల్లాయందు నీలగిరులును మధుర జిల్లాయందు పళనికొండయును గల
వు- నదులు- గోదావరి- కృష్ణ- ఉత్తరపినాకిని- పాలేరు- దక్షిణపినాకిని-
కావేరి- వైగై తామ్రపర్ణి- ఇవియన్నియు పశ్చిమమునుండి తూర్పుము ఖ
ముగా ప్రవహించి- బంగాళాఖాతమున కలియును- వీటిలో కొన్నిటికి ఉప
నదులుగలవు- పూర్ణ- వెనగంగ వైనగంగ మంజీర- ఇవి గోదావరియొక్క
ను- తుంగభద్ర ఘటప్రభ- మలప్రభ- భీమ- వరద- ఇవి కృష్ణయొక్కయును- శే
య్యారు- ఆని- పాలేటియొక్కయును భవాని- అమరావతి- నొయ్యల్- ఇవి కా
వేరియొక్కయును- కలియు నుపనదులు-

మదరాసు రాష్ట్రమునకంతకు రాజధానియైన పట్టణము- చెన్నపట్ట
ణము అని చెప్పుదురు ఈజిల్లానిడివి ౧౦ మైళ్లు- వెడల్పు ౪ మైళ్లు విస్తీర్ణము
౩౦ చదరపుమైళ్లు జనసంఖ్య సుమారు ౪౦౦౦౦౦- ఇందలి గ్రామములును నగ
రవిచారణాధికారముల ఏర్పాటుప్రకారము ౮ డివిజనులుగ విభజింపబడియు
న్నది- ౧ డివిజను- తండియార్పేట- చాకలిపేట- రాయపురము- ౨ సిబ్బంది
డి- పెద్దనాయునిపేట- పెద్దనాయకపల్లె- సెంజార్జికోట- ౩- డి- ముత్యాలపేట-
అప్పళైహము- కోట- ౪- డి పెరంబూరు- వేసరవాడ- ౫ డి చూళై పు
రశవాకము- పెద్దమెట్టు వేపేరి- కొత్తపేట- ఎగంబూరు ...
రము- ౬ డి కిల్పాకము- చేతుపట్టు- నుంగంపాకము మద్రాసు ...
పాకము- చింతాద్రిపేట- నరసింగపురము- తిరువళ్లిక్కేణి- ...
పేట- ౮ డి- మైలాపూరు- ఆళ్వారుపేట- రాయపేట- మీర్సాహేబుపే
ట- తేనాంపేట- ఇనుపదారులు- చెన్నపురిని రెండు ...
అందొకటికి చెన్నపురి ఇనుపదారి- (Madras Railway
ని పేరు- ఇది చెంగల్పట్టు- చిత్తూరు- సేలము- కోయంబత్తూరు.

పోయి. మలయాళముజిల్లా పడమటిసముద్రతీరమందుండు బేపూరుచేరును. దీని నిడివి ౪౦౭ మైళ్లు. ఇందలిశాఖలు. అరకోణమునుండి ఒకటి కంచిచేరును. వతియొకటి కడప బళ్లారి మీదుగా బొంబాయికిపోవును జోలారుపేట నుండి ఒకటి బెంగుళూరు చేరుచున్నది. యీరోడునుండి వతియొకశాఖతిరుచినాపల్లి. తంజావూరిదారిగా పూర్వసముద్రతీరమగు నాగపట్టణము చేరుచున్నది. వతియొకటెకి దక్షిణ ఇండియా యినుపదారి. (South Indian Railway) అనిపేరు ఇది చెంగల్పట్టు. గూడలూరు. తంజావూరు. తిరుచినాపల్లి. నాధురమీదపోయి. తిరునెల్వేలిజిల్లాలో సముద్రతీరమందుండు తూతుకుడి చేరును. ఇందు చెంగల్పట్టునుండి ఒకశాఖ కంచిచేరుచున్నది.

౧౬౩౯-వ సంవత్సరము ఇంగ్లీషువారు వర్తకముకొరకు - యీప్రదేశమును ఒకస్వదేశపు చిన్నరాజుదగ్గర వెలకుదీసికొని - తమ్మును తమవర్తకపుసరకులను కాపాడుకొనుటకు. పోర్టుసెయింటుజార్జి అను ఒకకోటను కట్టినారు. ఆకాలమున యిచ్చట సెంబడివారు వాసముచేయుచుండిన ఒకచిన్నగ్రామముండెను దానికి మదరాసుఅనిపేరు - నానాట ఆకోటకు చుట్టుపట్ల పెద్దపట్టణము కలిగినది. అప్పుడున్నజిల్లానాయకుడు చెన్నపన్ అనుతండ్రిపేరు యీపట్టణమునకు పెట్టించెను యీపట్టణమందును దీనితో చేరినపేటయందును. ౬ లక్షలజనముకద్దు కోటకుదక్షిణము ౮ మైళ్ల దూరమందున్నపరంగికొండ (St. Thomas, S Mount) మదరాసుపిరంగిపటాళమునకు ముఖ్యస్థానము. పల్లావరము. పూందమల్లి. ఇందు బ్రిటీషువారి సేనాస్థానము. అపూర్వము ఒలాందావారిదైన ప్రళయకావేరి అనేపేరుచే పరంగు మదరాసులోని లంకయందున్నది. ప్రళయకావేరికిపడమట రెండుదినముల ప్రయాణములో నగరికొండలుగలవు. ఆర్కాటునబాబువలన కంపెనివారు జాగీరుగా సంపాదించిన చెంగల్పట్టుజిల్లా యిప్పుడు మదరాసుతో చేరియున్నది. కాంచీపురము చోళమండలమునకు రాజధాని యిది విష్ణుకంచి శివకంచిఅని రెండు భాగములు. కోవళమును చదరంగపట్టణమును సముద్రతీరమందున్నవి. చదరంగపట్టణము పూర్వము డచ్చివారిది. దీనికుత్తరము ౫ మైళ్లదూరమున పాడుపడియున్న ~~మహాబలిపురము~~. బాహాబ్రాగ్రహారమున్నది - దీనిదగ్గర పూర్వము ~~మహాబలిపురము~~ సముద్రమున పాడుపడియున్న సకేలియస్థానము ఒకటి కలదని చెప్పుదురు, బడిన

ప్రథమ భాగము - సంపూర్ణము. ఖపట్ట